

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 290 | పేజీలు 13 | వెల 4/- | బుధవారం 5 నవంబర్ 2025


### ఏ రంగంలోనైనా..

## విజన్ ఉంటేనే అభివృద్ధి సాధ్యం



- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీదే భవిష్యత్
- ఏడాదిలోనే 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల ఏపీ ఆకర్షించింది
- విశాఖలో గూగుల్ అతిపెద్ద ఏఐ సెంటర్
- టెక్నాలజీతో ప్రజలకు దగ్గర పాలన!
- మారుతున్న కాలానికి అనుగుణంగా విజన్ అవసరం
- భారత్ - యుకే ఆర్థిక బంధం బలోపేతం
- ఐఓడీ నుంచి ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్న నారా భువనేశ్వరికి అభినందనలు
- లండన్‌లో నిర్వహించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సదస్సులో సీఎం చంద్రబాబు

*భవిష్యత్తు దిశ నిర్దేశించేది విజన్ ఉన్న నాయకత్వమే.. ఇదే లండన్ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన శక్తివంతమైన సందేశం ఇచ్చారు. టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్‌లే రేపటి ప్రపంచానికి పునాది అని ఆయన స్పష్టం చేశారు. ఈ దృష్టితోనే ఆంధ్రప్రదేశ్ విశాఖలో గూగుల్ అతిపెద్ద ఏఐ సెంటర్‌ను ఆహ్వానించి, ఏడాదిలోనే 120 బిలియన్ డాలర్లు పెట్టుబడులు ఆకర్షించి దేశానికి మార్గదర్శకంగా నిలిచింది. అదే వేదికపై, ప్రజా సేవలో అంకితభావం, మానవతా దృక్పథానికి ప్రతీకగా నారా భువనేశ్వరి గారికి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు, అలాగే హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డు లభించడం తెలుగు గర్వాన్ని ప్రపంచ వేదికపై ప్రతిష్ఠాత్మకంగా నిలిపింది. ఆంధ్రప్రదేశ్ విజన్ ఇప్పుడు కేవలం అభివృద్ధి గురించి కాదు.. రేపటి భవిష్యత్తును మలిచే ఆలోచన, సేవతో కూడిన మార్పు..*




### సేవలో శ్రద్ధ.. నాయకత్వంలో నిబద్ధత.. మానవతలో మహోన్నతత..

## భువనమ్మకు అంతర్జాతీయ గౌరవం!

**లండన్, నవంబర్ 4(ఎల్లో సింగం):**

*ప్రజా సేవలో అంకితభావం... వ్యాపార రంగంలో అప్రతిహత ప్రతిభ... లక్షలాది మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న నారా భువనేశ్వరికి ప్రపంచ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. సీఎం నారా చంద్రబాబు నాయుడు సాక్షిగా సతీమణి భువనేశ్వరి అందుకున్నారు. లండన్ నగరంలోని ప్రతిష్ఠాత్మక మే ఫెయిర్ హాలులో జరిగిన ఐఓడీ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్) అవార్డుల ప్రదాన కార్యక్రమంలో భువనేశ్వరి రెండు విశిష్ట అవార్డులు అందుకున్నారు. ఈ అంతర్జాతీయ గుర్తింపు ఆమె సేవా ప్రస్థానానికి చిరస్మరణీయ మైలురాయిగా నిలిచింది.*

*చంద్రబాబు నాయుడు సమక్షంలో భువనేశ్వరి స్వీకరించిన ఈ రెండు గౌరవాలు – సేవా మార్గంలో స్ఫూర్తి నింపిన ఆమె వ్యక్తిత్వానికి, మహిళా శక్తి ప్రతిభకు, పారదర్శక నాయకత్వానికి ప్రతీకగా నిలిచాయి.*

### డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు

*ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా మూడు దశాబ్దాలుగా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ, దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజా సేవలో అంకితభావంతో కృషి చేసినందుకు భువనేశ్వరికి ఈ ప్రతిష్టాత్మక గౌరవం లభించింది. ఆమె సేవా మనసు, సామాజిక ప్రభావం ప్రపంచ వేదికపై ప్రశంసలందుకుంది.*

### గోల్డెన్ పీకాక్ అవార్డు

*హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను విలువలకు కట్టుబడి, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ నడిపించిన భువనేశ్వరి గారికి ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో ఈ గౌరవం దక్కింది. జాతీయ స్థాయిలో ఎఫ్ఎంసీజీ రంగంలో హెరిటేజ్ ఫుడ్స్ ప్రదర్శించిన విశిష్టతను గుర్తించి ఐఓడీ సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసింది.*

### 4 గంటలు.. 4 వేల విజ్ఞప్తులు

## ప్రజాదర్బార్‌లో.. జనమే జడ్జి



- ప్రజల మనసులు గెలుచుకున్న మంత్రి నారా లోకేష్
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో 70వ రోజు ప్రజాదర్బార్
- మంత్రి లోకేష్‌ను కలిసేందుకు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి
- ప్రతిఒక్కరికి అండగా ఉంటామని భరోసా



## మంగళగిరిలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్

మంగళగిరి: మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మహా పడిపూజ కార్యక్రమాన్ని మంత్రి ఆసక్తిగా వీక్షించారు. స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ మధు నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీలతో పాటు పెద్దఎత్తున భక్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏ రంగంలోనైనా..

# విజన్ ఉంటేనే అభివృద్ధి సాధ్యం

- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజిదే భవిష్యత్
- ఏడాదిలోనే 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల ఏపీ ఆకర్షించింది
- విశాఖలో గూగుల్ అతిపెద్ద ఏఐ సెంటర్
- టెక్నాలజీతో ప్రజలకు దగ్గర పాలన!
- మారుతున్న కాలానికి అనుగుణంగా విజన్ అవసరం
- భారత్ - యుకే ఆర్థిక బంధం బలోపేతం
- ఐఓడీ నుంచి ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న నారా భువనేశ్వరికి అభినందనలు
- లండన్‌లో నిర్వహించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సదస్సులో సీఎం చంద్రబాబు







**లండన్, నవంబర్ 4(ఎల్లో సింగం):** రేపటి తరం భవిష్యత్ కోసం సరైన వేదికలను సిద్దం చేయాల్సిన బాధ్యత పాలకులు, నేటి పారిశ్రామిక వేత్తల మీద ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు అన్నారు. ప్రతిష్టాత్మక ఇన్నిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి రెండు అవార్డులు అందించింది. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును నారా భువనేశ్వరి అందుకున్నారు. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును ఆమె అందుకున్నారు. అలాగే హెరిటేజ్ ఫుడ్స్ కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో ప్రకటించిన గోల్డెన్ పీకాక్ అవార్డును ఇదే వేదిక మీద అందుకున్నారు. మంగళవారం లండన్ లో ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...” ఇన్నిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (IOD)సంస్థ కార్పొరేట్ ప్రపంచానికి 35 ఏళ్ల సేవను పూర్తి చేసుకున్నందుకు అభినందనలు. ప్రతిష్టాత్మక సంస్థగా ఐవోడీకి ప్రపంచ వ్యాప్తంగా పేరు దక్కించుకుంది. ఇలాంటి సంస్థ నారా భువనేశ్వరి సేవలను గుర్తించడం చాలా సంతోషాన్నిస్తోంది. ఈ అవార్డు దక్కించుకున్న నారా భువనేశ్వరికి అభినందనలు. భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ సుదీర్ఘమైన చారిత్రక బంధాన్ని బలోపేతం చేసుకుంటున్నాయి. ఈ ఏడాది జూలై 2025లో ఇరు దేశాల మధ్యా కుదిరిన ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ఓ ముఖ్యమైన మైలురాయి. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు వంటి వాటిల్లో సహకారానికి ఆ ఒప్పందం బలమైన పునాది వేసింది. భారత్ తన 100 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షిస్తోంది... ఆ దిశగా అడుగులు వేస్తోంది.” అని సీఎం అన్నారు.

### మారుతున్న కాలానికి అనుగుణంగా విజన్ ఉండాలి

“ప్రపంచంలో రకరకాల మార్పులు వస్తున్నాయి. దానికి అనుగుణంగా ప్రభుత్వాలు కానీ.. వివిధ సంస్థలు కానీ ప్రణాళికల్లోనూ మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంది. భౌగోళిక, రాజకీయ మార్పులతోపాటు వాతావరణ సంక్షోభాలను అధిగమించాలి... టెక్నాలజీ విసిరే సవాళ్లను ఎదుర్కోవాలి. దీని కోసం దూరదృష్టి, పక్కా ప్లానింగ్ ఉండాలి. 1990లలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ భవిష్యత్తుపై సందేహాలు ఉన్నా... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బిల్ గేట్స్ ను ఆహ్వానించి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్‌ను స్థాపించేందుకు చొరవ తీసుకున్నాను. ఇప్పుడు, భారతీయులు, ప్రత్యేకించి తెలుగు వారు గ్లోబల్ ఐటీ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా వేగంగా విస్తరిస్తోంది. భవిష్యత్ అంతా ఏఐ చుట్టూ తిరిగే సూచనలే కనిపిస్తున్నాయి. దానికి అనుగుణంగా మనం ఆలోచనలు చేయాలి. దీనికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధానాలను... ప్రణాళికలను రూపొందించుకుంటున్నాం. గూగుల్ తన అతిపెద్ద AI కేంద్రాన్ని అమెరికా వెలుపల విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఇది రాష్ట్రంలో ఇన్నోవేషన్స్, రీసెర్చ్, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి అంశాల అభివృద్ధికి దోహదపడుతుంది.”అని ముఖ్యమంత్రి వివరించారు.




### టెక్నాలజీతో ప్రజలకు సేవలు

టెక్నాలజీ అనేది ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి ఉపయోగపడేలా ఉండాలి. అలాగే టెక్నాలజీతో మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. మేం ఆ దిశగానే ప్రయాణిస్తున్నాం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌ను తాకిన ‘మోంథా’ తుఫాను సమయంలో, సాంకేతికత-ఆధారిత, డేటా-డ్రివెన్ రియల్-టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ వల్ల ఖచ్చితమైన అంచనాలు రూపొందించాం. ప్రిడిక్టివ్ అనలిటిక్స్ ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించాం. పాలనను ప్రజలకు మరింత దగ్గర చేసేలా 700కు పైగా పౌర సేవలను నేరుగా వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చాం. భవిష్యత్ సవాళ్లను అధిగమించేలా...యువత నైపుణ్యం సాధించేలా విద్యా సంస్థలు, పారిశ్రామిక వర్గాలు, ప్రభుత్వం కలిసి పరస్పరం సహకరించుకోవాలి. ఏపీ ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను స్థాపించాం. ప్రపంచ మార్పులకు అనుగుణంగా మార్పులు ఉండాలి. ప్రస్తుతం కేవలం ‘ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ సరిపోదు... ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ కూడా అవసరం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం కేవలం ఒక్క సంవత్సరంలోనే 120 బిలియన్ డాలర్ల కొత్త పెట్టుబడులను ఆకర్షించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను ద్వారా దేశ లక్ష్యాలను కూడా ఏపీ పంచుకుంటోంది. కొత్త రాజధాని నగరం అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీ నమూనాగా రూపొందించాం.” అని సీఎం వివరించారు.

### క్లైమేట్ చేంజ్ ప్రపంచానికి అతిపెద్ద సవాలు

“ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులు దేశాలను, పౌరులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ అంశం దీర్ఘకాలంలో పరిష్కరించుకునే సమయం మనకు లేదు. అత్యవసరంగా అన్ని దేశాలూ పనిచేయాల్సిన సమయం ఆసన్నమైపోయింది. ప్రతికూల వాతావరణాలతో పెనుముప్పు ఎదుర్కోనక ముందే మనం మేల్కోవాల్సి ఉంది. వసుదైక కుటుంబకం అనే భారతీయ భావనతో దేశాలన్నీ కలసి పనిచేయాలి. దేశాలు, భాషలు, సంప్రదాయాలు వేరైనా అంతా కలిసి భూమిపైనే నివసిస్తున్నాం. భవిష్యత్ తరాలకు మెరుగైన పరిస్థితులను కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. దీనికి ప్రభుత్వాలు.. ప్రైవేటు రంగమూ కలిసి పనిచేయాలి. అప్పుడే భావితరం సురక్షితం అవుతుంది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ నుంచి ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న నారా భువనేశ్వరి, డాక్టర్ కృష్ణప్రసాద్ చిగురుపాటి, ప్రొఫెసర్ పీటర్ బోన్ ఫీల్డ్ , హర్ష్ బీనా ఝవేరీ లకు హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను”. అని సీఎం చంద్రబాబు అన్నారు.



## 4 గంటల.. 4 వేల విజ్ఞప్తులు

# ప్రజాదర్బార్‌లో.. జనమే జడ్జి

### ప్రజల మనసులు గెలుచుకున్న నారా లోకేష్

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో 70వ రోజు ప్రజాదర్బార్
- మంత్రి లోకేష్‌ను కలిసేందుకు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్
- ప్రతిఒక్కరికి అండగా ఉంటామని భరోసా





**మంగళగిరి, నవంబర్ 4(ఎల్లో సింగం):** టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలు, కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్.. వారి నుంచి వినతులు స్వీకరించారు. నాలుగు గంటల పాటు దాదాపు 4 వేలమందికి పైగా కలిసి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు**

వైసీపీ పాలనలో అక్రమ కేసులతో పాటు ఆస్తులు లాగేసుకున్నారు. టీడీపీ కార్యకర్తనైన తనపై వైసీపీ పాలనలో అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు ఆ పార్టీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం బుడ్డేపుపేట గ్రామానికి చెందిన దనపాన హరికృష్ణ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తనకు వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూమిని తప్పుడు పత్రాలతో కబ్జా చేసేందుకు వైసీపీ కార్యకర్త అన్నలదాసు జోసెఫ్ యత్నిస్తున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని గుంటూరు జిల్లా కాకుమాను గ్రామానికి చెందిన మెరిగల రవిబాబు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో అతిథి అధ్యాపకుడిగా పనిచేస్తున్న తనను వైసీపీ హయాంలో విధుల నుంచి తొలగించారని, తిరిగి తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన ఉలిద్ర రవి మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలోని పారామెడికల్ విభాగంలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్(మేల్)అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. టీడీపీ పాలనలో ఎంపీహెచ్ ఏ మేల్ పోస్టులను భర్తీ చేశారు. గత కొన్నేళ్లుగా హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టులకు సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

శ్రీశైలం ఐటీడీఏ(పీటీజీ) చెంచు ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలోని ప్రకాశం జిల్లా అటవీ ప్రాంతంలోని గిరిజన చెంచు, ఆదివాసి గూడెంల్లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నూతన పాఠశాలల మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని నల్లమల గిరిజన చెంచు(పీటీజీ) సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్ లో పనిచేస్తున్న సుమారు 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వేతన సవరణ చేయడంతో పాటు ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి తీవ్ర అనారోగ్యం పాలైన తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యసాయం అందించి ఆదుకోవాలని చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం కన్నికాపురం గ్రామానికి చెందిన కె.ప్రకాశ్ బాబు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో సైన్స్, ఆర్ట్స్, ఒకేషనల్ కోర్సులతో కూడిన ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతానికి చెందిన బి.ఎమ్ కిషోర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదివేందుకు విద్యార్థులు సుదూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లిలో విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన గరిమెళ్ల అనిల్ కుమార్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. విజయవాడ-విసన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డును ఆక్రమించి ఆక్రమణదారులు భారీ కట్టడాలు నిర్మిస్తున్నారని, అక్రమ నిర్మాణాలు తొలగించాలని అధికారులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.











## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ గురించి

# మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు

- ◆ అబద్ధాలు, మోసాలు, విఫల పాలన జగన్‌కి గుర్తింపులని మండిపడ్డ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ◆ రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు-లోకేష్ జంట శ్రమిస్తుంటే, ఆరోపణలు చేసే పనిలో జగన్ నిమగ్నం
- ◆ జగన్ కు దమ్ము-ధైర్యం ఉంటే వ్యవసాయ శాఖలో జరిగిన అభివృద్ధి పై బహిరంగ చర్చకు లేదా అసెంబ్లీ కి రావాలని సవాల్ విసిరిన మంత్రి అచ్చెన్న
- ◆ నిజాయితీ పాలనకు ప్రజలు అండగా ఉన్నారు అబద్దాలతో రాజకీయాలు చేసే జగన్ కాలం ముగిసింది



అమరావతి,ఎల్లో సింగం

రాష్ట్రానికి మంచి చేయడానికంటే అబద్ధాల ప్రచారమే ముఖ్యమని భావించే జగన్ రెడ్డి, ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు గారి గురించి, మంత్రి నారా లోకేష్ గారి గురించి మాట్లాడేంత నైతిక స్థాయి కూడా లేనివారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ప్రజలకు చేసిన మోసాలు, మాట తప్పటం, వాగ్దానాలన్నింటినీ మర్చి ఇప్పుడు నీతిమంతుడిగా నటించడం జగన్ స్వభావమని ఆయన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. పాలన అంటే ఏమిటో కూడా తెలియని జగన్, నాలుగేళ్ల లోపే రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతాడని అన్నారు. రైతు, మహిళ, యువత, ఉద్యోగులు ఎవరినీ సంతోషపెట్టని పాలన జరిపే నాయకుడు ఇప్పుడు నైతిక విలువలు చెబుతుండటం ప్రజలను నవ్వించే విషయం అని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు గారు, మంత్రి లోకేష్ గారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాత్రింబవళ్ళు శ్రమిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు విదేశీ పర్యటనలు చేస్తుంటే ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయలేని జగన్ పిచ్చిపిచ్చి ఆరోపణలు చేయడం సముచితం కాదని హెచ్చరించారు. నారా లోకేష్ గారు టెక్నాలజీ, పరిపాలన, పారదర్శకతను రాష్ట్రంలోకి తీసుకొచ్చేందుకు నిరంతరం కృషి చేస్తుంటే, నాలుగేళ్లలో ఒక్క మంచి నిర్ణయం కూడా తీసుకోలేని జగన్, లోకేష్‌పై మాట్లాడటం హాస్యాస్పదమని అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన పాలకుడిగా జగన్ గుర్తింపు, వ్యవసాయ రంగం నుండి పరిశ్రమల వరకు చీకటి దశకు నెట్టిన దోషిగా ప్రజల తీర్పులో నిలిచిపోయారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రైతుల కష్టాలు పెరిగినా, యువతకు ఉద్యోగాలు రాకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు హక్కులు దక్కకపోయినా జగన్ మాత్రం నాటకాలు, అబద్ధాలు, ప్రచారాలు మాత్రమే చేశాడు అని విమర్శించారు. అందరి మీద ఆరోపణలు చేసి తానే నీతిమంతుడిగా నటించే రాజకీయాలు జగన్‌కి అలవాటయిపోయాయి, కానీ రాష్ట్ర ప్రజలు ఆ డ్రామాలను ఇక నమ్మే పరిస్థితిలో లేరని హితవు పలికారు. ప్రస్తుతం చంద్రబాబు%-%లోకేష్ జంట రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదులు వేస్తున్నప్పుడు, జగన్ వంటి మాటల నాయకులు చేసే ఆరోపణలు పని చేయవని, ప్రజలు నిజం ఏంటో బాగా అర్థం చేసుకున్నారని తెలిపారు. దమ్ము-ధైర్యం ఉంటే జగన్ గత ప్రభుత్వం లో జరిగిన వైఫల్యాలు, కూటమి ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి పై , నిజాల గురించి బహిరంగ చర్చకు రావాలి అని సవాల్ విసిరారు. అబద్ధాలతో రాజకీయాలు చేసే వారి కాలం ముగిసింది, నిజాయితీ పాలనకు ప్రజలు అండగా నిలిచారు అని అన్నారు. చంద్రబాబు, లోకేష్‌ల వంటి అభివృద్ధి నాయకులపై మాటలు మాట్లాడటానికి ముందు జగన్ తన నాలుగేళ్ల దారుణ పాలనను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని అన్నారు.

**జగన్ అబద్దాలతో ప్రజల్ని మభ్య పెట్టలేడు.... నిజాలని దాచలేడు**

జగన్ మోహన్ రెడ్డి ఎన్ని అబద్ధాలు చెప్పినా, ఎన్ని తప్పుడు కథనాలు పేర్చినా ప్రజలు ఇక మభ్యపడరని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జగన్ తరచూ వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతూ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నా, ప్రస్తుతం వ్యవసాయ రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న చర్యలు ప్రజలు స్వయంగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైతుల పంటలకు భరోసా ఇవ్వడం, నష్టపోయిన పంటలకు వెంటనే ఆర్థిక సహాయం అందించడం, మార్కెట్ జోక్యంతో కనీస మద్దతు ధర కంటే తక్కువకు పంటలు అమ్ముడు కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన పనులను, అమలు చేస్తున్న సంస్కరణలను మాయమాటలతో ఎవరూ కించపరచలేరని మంత్రి అచ్చెన్నాయుడు ధీటుగా చెప్పారు. అసత్యాలు ఎంత పెద్దగా చెప్పిన, ఎంతసేపు ప్రచారం చేసిన, నిజం ముందు అవి నిలవవని ఆయన అన్నారు. ప్రజలకు నిజాయితీతో చేసిన పని, రైతులకు అందించిన సహాయం, గ్రామాల్లో ప్రత్యక్షంగా కనిపిస్తున్న అభివృద్ధి ఇవి అన్నీ జగన్ చేస్తున్న ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని అబద్ధాలతో దారితప్పించే ప్రయత్నం చేయడం ప్రజలే తిరస్కరించే విషయం అని ఆయన హెచ్చరించారు.

**2019 తర్వాత ఉచిత భీమా పరిణామాలు**

ఖరీఫ్ 2019 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం స్వంతంగా బీమా సంస్థను ఏర్పాటు చేసి పంటల బీమా పథకం అమలు చేయాలనే ప్రయత్నం చేసినా, అది పూర్తిగా విఫలమైంది. రబీ 2018-19 తర్వాత రైతులకు ఏ రబీ సీజన్లోనూ కూడా ఎలాంటి బీమా పరిహారం చెల్లించలేదు. ఆ తరువాత ఉచిత పంటల బీమా పథకాన్ని నామమాత్రంగా ప్రకటించి ఖరీఫ్ 2020, ఖరీఫ్ 2021 సీజన్లలో మాత్రమే అమలు చేసి, సంబంధించిన బీమా పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించింది. ఆపై కేంద్ర ప్రభుత్వ ప్రీమియం సబ్సిడీని పొందేందుకు %ూవీఖీదీ%తో సంయుక్తంగా ఉచిత బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించి, రైతు ప్రీమియం మరియు రాష్ట్ర సబ్సిడీ రెండింటినీ ప్రభుత్వం తానే బీమా కంపెనీలకు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీని ఖరీఫ్ 2022 తర్వాత గాలికి వదిలివేసి ప్రీమియం సబ్సిడీ చెల్లింపులో ప్రభుత్వం తీవ్రమైన ఆలస్యం చేసింది. ఈ నిర్లక్ష్యం కారణంగా రబీ 2022- 23 నుండి రైతులకు బీమా పరిహారం సరైన సమయానికి చెల్లించలేక, రైతులు తీవ్రంగా నష్టపోయారు. మే 2019 తర్వాత వచ్చిన రబీ 2018-19 క్లెయిమ్‌లు ఒక సంవత్సరం తర్వాత అంటే జూన్ 2019 బదులు జూన్ 2020లో పరిష్కరించబడ్డాయి.

**రబీ 2022-23 నుండి సబ్సిడీని బీమా కంపెనీలకు ఇంకా చెల్లించలేదు.**

ఈ క్రాప్ ఖరీఫ్ 2023 సంలో 46 లక్షల మంది రైతులు 93 లక్షల ఎకరాలకు ఈ క్రాప్ చేయించుకున్నారు. ఖరీఫ్ 2024 లో 41 లక్షల మంది రైతులు 96 లక్షల ఎకరాలకు ఈ క్రాప్ చేయించుకున్నారు. ఖరీఫ్ 2025 లో 51 లక్షల మంది రైతులు 1 కోటి 13 లక్షల ఎకరాలకు ఈ క్రాప్ చేయించుకున్నారని మంత్రి తెలిపారు.

గిట్టుబాటు ధరలు రైతులు పండించిన పంటల కొరకు ధరల స్థిరీకరణ ఏర్పాటు అంటూ 3000 కోట్లు ఖర్చు పెట్టాము అని అంటావు అవి ఏ జిల్లాలో ఏఏ పంటలకు ఇచ్చారు, ఎంత మంది రైతులకు ప్రయోజనం జరిగిందో లెక్కలు చెప్పే దమ్ము జగన్ కు ఉందా అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. జిల్లా ఉన్నతాధికారులు కిందిస్థాయి ఉద్యోగులు వేగంగా పనిచేయాలని, పనులు త్వరితగతిన అవ్వాలని తక్కువ వ్యవధిని ఇస్తారు ఆ విషయాన్ని కూడా తప్పుబట్టాల్సిన అవసరం లేదని జగన్ కి మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా పంట నష్టం నమోదు జరగలేదని, అధికారులు రైతులని కలవలేదని, పొలాల్లో పర్యటించలేదని అసత్యాలు చెప్తున్న జగన్ రెడ్డి కళ్ళు , చెవులు పెద్దవి చేసుకుని చూడాలని, వినాలని అన్నారు. రాష్ట్రంలో 15 లక్షల ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని అసత్య ప్రచారం చేస్తున్నాడని, ఇప్పటివరకు రాష్ట్రంలో 1,58,872 దెబ్బతిన్న ఎకరాలను అధికారులు గుర్తించారని మంత్రి తెలిపారు. ఈ రోజు కూడా జగన్ పర్యటించిన ప్రాంతమైన గూడూరు మండలంలో 289 రైతులకు చెందిన 158 హెక్టార్లలో పంట నమోదు జరిగిందని తెలిపారు. జగన్ వచ్చే ముందు రామరాజుపాలెం గ్రామంలో 20 ఎకరాల నమోదు జరిగిందని మంత్రి తెలిపారు. పంట నమోదు లేదంటూ జగన్ ప్రచారం చేయటం అతని అజ్ఞానానికి నిదర్శనం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.తుఫాన్ సమయంలో ప్రజలకు అండగా నిలిచిందా జగన్ పార్టీ? ఒక్క వాటర్ ప్యాకెట్ కూడా పంపించలేదు. ఐదేళ్లు పాలనను, రైతులను గాలికొదిలేసి%ౌ% ఇప్పుడు పర్యటనల పేరుతో మొక్కుబడిగా తిరగడం విడ్డూరం కాదు మరి?" అని మంత్రి ప్రశ్నించారు.మొంథా తుఫానులో రైతులకు జగన్ పార్టీ ఒక్క పైసా కూడా సహాయం చేయలేదు, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలుగుదేశం గోదావరి వరదలు, తుఫాన్లలో ముంపు మండలాల రైతులకు రూ.2వేల చొప్పున తక్షణ సహాయం అందించింది. కానీ జగన్ రెడ్డి అయితే పరామర్శకు కూడా రాలేదు, అన్నారు. మూడు సంవత్సరాల పాటు రైతుల బీమా ప్రీమియంనే జగన్ ప్రభుత్వం దోచుకుందని కేంద్ర వ్యవసాయ మంత్రి పార్లమెంట్‌లో స్వయంగా చెప్పారు. రైతులను మోసం చేస్తూ అసెంబ్లీలో అబద్ధాలు చెప్పడంతో చంద్రబాబు గారి నిరసన తరువాత హడావుడిగా రూ.590 కోట్లు విడుదల చేయాల్సి వచ్చింది," అని వివరించారు.

**రాష్ట్రంలో బీమా పరిస్థితి**

2020-21 నుంచి 2024%-%25 మధ్యకాలంలో ప్రధానమంత్రి ఫసలీమా యోజన మరియు %ఔదీజ×ూ% కింద వచ్చిన రూ.3,138.80 కోట్ల క్లెయిమ్‌లలో పెద్ద భాగం చెల్లించలేదు జగన్ ప్రభుత్వం. ఇక కూటమి ప్రభుత్వం వచ్చి ఈ పంటకాలం నుంచే తక్కువ ప్రీమియంతో రైతులకు బీమా అందిస్తోంది. రాష్ట్రం%-%కేంద్రం కలిసి సబ్సిడీ భరిస్తున్నాయి. ఇప్పటికే 97% ఈ-క్రాప్ నమోదు పూర్తయ్యింది అన్నారు.

**గత ప్రభుత్వ కాలంలో రైతుల పట్ల నిర్లక్ష్య%శీ**

"తుఫానులు, వర్షాభావం వచ్చినప్పుడల్లా జగన్ రెడ్డి గాలి పర్యటనలకే పరిమితం. నేలమీదికి ఎప్పుడూ దిగలేదు. తొమ్మిది తుఫాన్లలో రైతులకు రూ.20 వేల కోట్ల పంట నష్టం జరిగినా%ౌ% ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ మాత్రం రూ.1,612 కోట్లు మాత్రమే. 2014%-%19 మధ్య చంద్రబాబు గారు రూ.3,700 కోట్లు ఇచ్చారు. వరి, పత్తి, వేరుశనగ, చెరకు పంటలకు రూ.25,000 వరకు నష్టపరిహారం ఇచ్చేలా నిర్ణయించారు. జగన్ కాలంలో ఇది రూ.15,000కి పడిపోయింది."

**కౌలు రైతుల పరిస్థితి గురించి మాట్లాడుతూ**

"వైసీపీ పాలనలో కేవలం 1.43 లక్షల కౌలు రైతులు మాత్రమే రైతు భరోసా పరిధిలోకి వచ్చారు. వీరికి రాష్ట్రం నుంచి ఇచ్చింది కేవలం రూ.7,500 మాత్రమే. కానీ కూటమి ప్రభుత్వం వచ్చి 2024%-%25లో 9.13 లక్షల %జజ/=జ% కార్డులు మంజూరు చేసింది. ఈ పంట నమోదు పూర్తయ్యాక రబీ కాలంలో కౌలు రైతులకు రూ.20,000 రాష్ట్ర నిధుల నుంచే అందించబోతున్నాం," అని చెప్పారు.

**మద్దతు ధరల విషయమై**

2024%-%25లో మద్దతుది ధరల కోసం మొత్తం రూ.800 కోట్లు కేటాయించి, పోగాకుకు 271 కోట్లు, మామిడికి 261 కోట్లు, ఉల్లికి 125 కోట్లు, కోకో కు 14 కోట్లు, టొమాటో కి 12 కోట్లు మద్దతు ధరల కోసం ఖర్చు పెట్టాం అని మంత్రి తెలిపారు. రైతులకు చేయూత ఇవ్వడం మా బాధ్యత. జగన్ రెడ్డి కాలంలో రైతులపై చూపిన నిర్లక్ష్యం ఈ రాష్ట్రం ఎప్పటికీ మరవదు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి 60% నిధులను కూడా దుర్వినియోగం చేసిన దుర్మార్గుడు జగన్ అంటూ అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు.

---

# సేంద్రియ సాగుతో అధిక దిగుబడులు

**-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**

విజయవాడ, ఎల్లో సింగం

వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ పద్ధతులు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ రైతులకు సూచించారు. పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామ రైతు సేవ కేంద్రాన్ని, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నందిగామ ఆర్డీఓ కే. బాలకృష్ణతో కలసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. మట్టి పరీక్షలు (సాయిల్ టెస్ట్) తప్పనిసరిగా చేయించాలని, వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన పోషకాలు అందించాలని చెప్పారు. వర్మీ కంపోస్ట్ వాడడం ద్వారా నేల సారం మెరుగవుతుందన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పూర్తిస్థాయిలో వర్మీ కంపోస్టును తయారు చేయాలని ఆదేశించారు.



# కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని విజయవంతం చేయండి





కోవూరు ఎల్లో సింగం

ఈ నెల 6, 7, 8 తేదీల్లో నగరంలోని విఆర్సీ మైదానంలో జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు కోరారు. ఈ మేరకు మంగళవారం వి ఆర్ సి మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఇప్పటివరకు 80 -85 శాతం పనులు పూర్తయ్యాయనీ, చివరిదశ పనులు మాత్రమే మిగిలాయన్నారు. యాగశాల, మెయిన్ స్టేజీ, నమూనా ఆలయాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని చెప్పారు. 5వ తేదీ కల్లా అన్ని పనులు పూర్తి చేసేలా లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు పనిచేస్తున్నారని చెప్పారు. కార్తీక మాసంలో వెలిగించే దీపాలు మన జీవితాల్లో చీకట్లను తొలగిస్తాయని, కార్తీక మాసం ఫలాలను ప్రజలందరికీ చేర్చాలి అన్న ఒక మంచి ఉద్దేశంతో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భక్తులు మహాశివుడికి అభిషేకం చేసుకునేలా అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. భక్తులు ఒక ఆధ్యాత్మిక సంతృప్తితో ఇక్కడ కార్తీక దీపాలు వెలిగించి స్వామివార్లను దర్శనం చేసుకుని వెళ్లాలన్నదే తమ ఆకాంక్ష అని కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భగవంతుడి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోడూరు కమలాకర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, వీరేంద్ర నాయుడు, కార్తీక మాస లక్ష దీపోత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రూ 11కోట్లతో జంక్షన్లు బిటి రోడ్లు

- ఈ నెలాఖరు నాటికి టెండర్లు
- మరోపక్క గుంతలు పూడ్చే కార్యక్రమం చేపడతాం
- గతంలో మాదిరిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే కార్యక్రమాలుండవు
- నిర్మాణాత్మకంగా కార్యక్రమాలు చేయాలన్నదే తమ ఆలోచన
- పాట్ హెుల్ ఫ్రీ సిటీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడి



రాజమహేంద్రవరం :ఎల్లో సింగం

నగరంలో కీలకమైన జంక్షన్లు, బిటి రోడ్ల అభివృద్ధికి 11కోట్ల రూపాయలతో ఈనెలాఖరు నాటికి టెండర్లు పిలవనున్నట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. పనులు ఇప్పటికే ప్రారంభించాలని అనుకున్నప్పటికీ అకాల వర్షాలు, తుపానుల కారణంగా జాప్యం ఏర్పడిందన్నారు. అయితే ఇది సాకుగా చెప్పడం లేదని, బాధ్యతతో చెబుతున్నమాట అని అన్నారు. వర్షాల వలన రోడ్లు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే వాసు గుర్తుచేసారు. స్థానిక కంబాల చెరువు వద్ద ఇన్కమ్ టాక్స్ ఆఫీసు వద్ద రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పాట్ హెుల్ ఫ్రీ సిటీ కార్యక్రమాన్ని కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, వై శ్రీను, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తదితరులతో కల్సి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ నగరంలో సుమారు 507 పాట్ హెుల్స్ ఉన్నాయని, అందులో బాగా దెబ్బతిన్న 79 ఫిల్ చేశామన్నారు. ఇంకా 428చేయాల్సి ఉందని, వాటిని ఈరోజునుంచి కంబాలచెర్వు నుంచి ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ ఎన్ క్యాప్ అనే నిధి ఉందని, దాని ద్వారా నగరంలో జంక్షన్లు, రోడ్ల అభివృద్ధి చేయాలని నిన్నటి రోజున ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కమిషనర్, ఇతర అధికారులతో కల్సి చేసిన సమీక్షలో నిర్ణయించినట్లు ఎమ్మెల్యే వాసు చెప్పారు.

రూ. 95 లక్షలతో 12వ వార్డు సోమాలమ్మ టెంపుల్ రోడ్డు, రూ. కోటి 95 లక్షలతో వివిఎల్ పురం నుంచి జాతీయ రహదారి మీదుగా మోరంపూడి కనెక్ట్ చేసే రోడ్డు, రూ. కోటి 80 లక్షలతో బైబిల్ ప్లేస్ నుంచి ఆర్ట్స్ కాలేజీ మీదుగా వెళ్ళడానికి 2, 3, 4, 8 వార్డుల కు సంబంధించిన బీటీ రోడ్డు, రూ. 46లక్షలతో సిటీఆర్ ఐ జంక్షన్ నుంచి క్వారీ మార్కెట్ జంక్షన్ దాకా 49వార్డు పరిధిలో బిటి రోడ్డు, రూ. 90లక్షలతో 8వార్డు దానవాయిపేట డొమినోస్ నుంచి బైపాస్ రోడ్డు కనెక్టివిటీ డొమినోస్ నుంచి బైపాస్ రోడ్డు కనెక్టివిటీ బిటి రోడ్డు వేయబోతున్నట్లు ఎమ్మెల్యే వాసు వివరించారు.

జంక్షన్స్ అభివృద్ధిలో భాగంగా జాగృతి బ్లడ్ బ్యాంకు రోడ్డు ఇప్పటికే మొదలు పెట్టామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. రూ 70లక్షలతో రామాలయం జంక్షన్ , వివిఎల్ పురం జంక్షన్, రూ 98లక్షలతో 11వ వార్డు కె ఎల్ ఎం షాపింగ్ మాల్ తూర్పు వైపు రాజా స్ట్రీట్ నుంచి తిలక్ రోడ్డు వరకు, రూ 90లక్షలతో 9వ వార్డు జె ఎన్ రోడ్డు , అలాగే రూ 80లక్షలతో 10వ వార్డు గాదాలమ్మ రోడ్డు , రూ 83లక్షలతో 9వ వార్డు తారకరామా నగర్ రోడ్డు , రూ 26లక్షలతో నారాయణపురం నుంచి అవరోడ్డు నవంబరు చివరినాటికి టెండర్లు పిలుస్తారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ మేజర్ కనెక్టింగ్ రోడ్లు రూ 11కోట్లతో వేసే కార్యక్రమంతో పాటు మరోపక్క వర్షాల వలన పాడైన రోడ్ల గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని కూడా చేపడతామన్నారు. గతంలో మాదిరిగా పెద్ద డివైడర్లు పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే కార్యక్రమాలుండవని, అవసరమైన చోట చిన్న చిన్న డివైడర్లు పెడతామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇప్పటికే వర్షాల వలన పనులు ఆలస్యం అయ్యాయని, ఇప్పుడు వర్షాలు తగ్గినందున పనులుమొదలు పెడతామని ఆయన చెప్పారు. నిర్మాణాత్మకంగా కార్యక్రమాలు ఉండాలన్నదే తమ ఆలోచన అని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మరీ ఇంతలా రాజకీయాలను దిగజార్చేస్తారా

- గతంలో నన్ను, నా తండ్రిని దుర్భాషలాడారు
- చివరకు చిన్నపిల్లాడైన నా కుమారుడిని కూడా రాజకీయాల్లోకి లాగారు
- భరత్ తండ్రిని గౌరవించే స్వభావం నాది
-భరత్ రామ్ తీరుపై ఎమ్మెల్యే వాసు మండిపాటు

ప్రజలు ఇవన్నీ నిశితంగా గమనిస్తున్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇటువంటి రాజకీయాలు చేసే 2024లో దెబ్బతిన్నారని ఆయన పేర్కొంటూ, ఇదే కొనసాగితే, 2029లో కూడా దెబ్బతింటారని ఆయన హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చి 15 నెలల్కొందని, తాము మాట్లాడుతున్న తీరు... గత ఐదేళ్లు వైకాపా వారు మాట్లాడిన తీరు ఎలా ఉందో ప్రజలందరూ భేరీజు వేసుకుంటున్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుని, తనను హేయమైన పదజాలంతో వ్యాఖ్యలు చేసారని, చివరకు చిన్న పిల్ల వాడ్కెన తన కుమారుడిని కూడా రాజకీయాల్లోకి లాగారని ఆయన గుర్తు చేశారు. అయితే భరత్ రామ్ తండ్రి మార్గాని నాగేశ్వరరావుది కూడా తన తండ్రి వయస్సు కాబట్టి ఆయన్ను తాను ఇప్పుడూ ఎప్పుడూ కూడా చాలా గౌరవంగానే సంబోధిస్తానని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేసారు. నగరంలోని 42 డివిజన్లలో తమ పార్టీ జెండాలు మోసే కార్యకర్తలు తనకు ఎప్పుడూ అండగా ఉంటారని, అందుకే తనకు బలం ఉందని ఆయన అన్నారు. ఏ వార్డో అతనే చెబితే తన క్యాడర్తో వస్తాను... భరత్ రామ్ తన క్యాడర్తో వస్తే ఎవరి దమ్ము ఏంటో తేల్చుకుందామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సవాల్ విసిరారు. కోటి సంతకాల సేకరణ కోసం మనిషికి రూ. 100 ఇచ్చి తెచ్చుకునే నాయకత్వం భరత్ రామ్‌ది అని... తాను ఇచ్చిన పిలుపునకు ఎందుకు... ఏంటని అడగకుండానే వేలాదిగా తరలి వచ్చే క్యాడర్ తనకుందని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేశారు.

## మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలు

### విద్యార్థులు చదువుతోపాటు పోటీ పరీక్షలలో రాణించాలి: ప్రధానోపాధ్యాయులు



చిట్వేల్, ఎల్లో సింగం ప్రతినిధి

చెకుముకి సైన్స్ సంబరాలు%-%2025లో భాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలు బుధవారం చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు మాట్లాడుతూ, "జన విజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యం ు శాస్త్రం ప్రజలకోసం, ప్రజలు శాస్త్రం కోసం అనే భావనతో విజ్ఞానాన్ని ప్రజల్లో విస్తరించడం, సమాజ పురోగతికి తోడ్పడడం" అని అన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తక పరిధిలోనే కాకుండా పోటీ పరీక్షల్లోనూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మరియు కార్యక్రమ నిర్వాహకుడు శివనారాయణ మాట్లాడుతూ, "జన విజ్ఞాన వేదిక ప్రజల్లో విజ్ఞానపరమైన దృక్పథం పెంపొందించడానికి కృషి చేస్తుంది. అవిజ్ఞానం, మూఢనమ్మకాలను తొలగించి విజ్ఞానాన్ని గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య పరిరక్షణ వంటి రంగాల్లో ఉపయోగించే దిశగా కార్యక్రమాలు చేపడుతోంది" అని తెలిపారు. ఈ పరీక్షల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం, గణిత శాస్త్రం, సాంఘిక శాస్త్రం, కరెంట్ అఫైర్స్ అంశాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్ ముజాహిద్, ఆర్. యక్షిత, వి. వేణుబాబు జట్టు ప్రథమ స్థానం సాధించగా, అదే పాఠశాల విద్యార్థులు పి. భవ్య, వి. దివ్య, జే. సుప్రియ ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో శ్రీ విద్యానికేతన్ నాగవరం విద్యార్థులు కే. యశస్విని, ఎన్. వెంకటేష్, ఏ. పూర్ణేష్ ప్రథమ స్థానం పొందగా, శ్రీ సాయి వికాస్ చిట్వేల్ విద్యార్థులు కె. రక్షిత చౌదరి, పి. ఆర్షియా, ఆర్. రుత్విక శ్రీవల్లి ద్వితీయ స్థానం సాధించారు. విజేతలకు షీల్డ్‌లు, పతకాలు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, విశ్వనాథం, మహేశ్వర, శివనారాయణ, సుహాసిని, సోఫియా, సునీత కుమారి, రోషి రెడ్డి, పవన్ (శ్రీ సాయి వికాస్), చంద్రశేఖర్ (శ్రీ విద్యానికేతన్ నాగవరం) తదితరులు పాల్గొన్నారు.

## బిసిలు అభ్యున్నత కోసం వారి కుటుంబాలకు అండగా

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన

- **ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు డైరెక్టర్లు సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితా**
- **గొల్ల నరసింహ యాదవ్**
- **ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్**
- **యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్**

తిరుపతి (ఎల్లో సింగం)
ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు సమావేశం ఈరోజు విజయవాడ బీసీ భవన్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మొదటి మీటింగ్లో తీసుకున్న నిర్ణయాల పైన ప్రభుత్వపరంగా ఏమేమి వసతులు బిసి లకు అనుకూలిస్తాయో దానిపైన చర్చించడం రాబోయే రోజుల్లో వివిధ బిసి కార్పొరేషన్ కు సంబంధించి రాష్ట్ర వివిధ బీసీ కులాలకు అందరూ కూడా వారి ఆకాంక్షకు అనుగుణంగా ఉద్యోగాల విషయంగాని బీసీ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ మరియు బీసీల కులాల వారీగా పనిముట్లకు నిధులు కేటాయించడం, ఇంకా ఇతర విషయాలపై బిసి కులాల ఆర్థికంగా అభివృద్ధి పరిచే విధంగా ఎండి ఏ ప్రభుత్వం ముందడుగు వేయనుంది, అదేవిధంగా బిసి భవనాలు, బీసీ స్టడీ సెంటర్, బీసీ ఉచిత హాస్టళ్లు నిర్మించడానికి నిధులు బీసీ కార్పొరేషన్ అలాట్మెంట్ చేసే విధి విధానాల గురించి,బీసీలకు సంబంధించి కులవృత్తులు, చేతివృత్తులు, అభ్యున్నత కోసం ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రివర్యులు లోకేష్ బాబు, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంత్రివర్యులు లోకేష్ బాబు, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏ విధంగా ముందుకెళుతుందో 15 మాసాలుగా మనం చూస్తున్నాము

అందులో భాగంగా ఈరోజు జరుగుతున్న అనేక కార్యక్రమాల పట్ల బీసీ కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు సమావేశంలో కూడా రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వాన్ని అభినందించడమే కాకుండా రాష్ట్ర బీసీలందరకు కూడా కొన్ని సమస్యలు ఉన్నాయి ఈ సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు దృష్ట్యా తీసుకెళ్లి పరిష్కరించడం కోసం బీసీ వెల్ఫేర్ మినిస్టర్ నేతృత్వంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ లు మరియు డైరెక్టర్లు సమావేశం కూడా కృషి చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న వివిధ బీసీ కులవృత్తులను, చేతి వృత్తులను నమ్ముకుని ఉన్న బీసీలకు వారి వృత్తుల ద్వారా వారు అభివృద్ధి చెందే విధంగా బీసీ సబ్సిడీ లోన్లు మరియు బీసీ కార్పొరేషన్ కి ప్రత్యేకమైన వివిధ బీసీ కార్పొరేషన్లకు అభివృద్ధి ధ్యేయంగా నిధులు కేటాయించడం ఆంధ్ర రాష్ట్రంలో బీసీలు అభ్యున్నత కోసం ప్రభుత్వం చేసిన హామీలు ప్రస్తుతం నెరవేరుస్తుంది ఆంధ్ర రాష్ట్రంలో బీసీల అభ్యున్నత కోసం ఇటీవల ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన హామీలు మరియు విధానాలు బేష్ గా ఉన్నాయని తెలిపారు ముఖ్యమైన హామీలు మరియు బ్యాడ్జెట్ ప్రకటించిన బీసీల ప్రభుత్వం 2025లో ప్రభుత్వం బీసీ అభ్యున్నత కోసం రూ. 42,456 కోట్లను అత్యధికంగా కేటాయించింది, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 21% పెరుగుదల. 'బీసీలను ఆంధ్ర రాష్ట్రంలో బీసీలు అభ్యున్నత కోసం ప్రభుత్వం చేసిన హామీలు నెరవేరుస్తున్నారు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారుబీ %దీజ% కమిషన్లు, కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం ద్వారా బీసీ వర్గాలకు ప్రత్యేకంగా ప్రాతినిధ్యం కల్పించారు. "%ాబజూవతీ ాఅఇ ాతీశీఎఱంవం%"లో భాగంగా ు బీసీల విద్య, ఉపాధి, మహిళల బస్సు ప్రయాణం ఉచితం, హెచ్చిన పెన్షన్‌లు, గృహ నిర్మాణం, రైతులకు మద్దతు, విద్యార్థులకు ప్రోత్సాహకాలు వంటి అంశాలకు నిధులు కేటాయించారు బీసీల అభ్యున్నత కోసం ప్రాముఖ్యమైన స్కీముల్లి బీసీ విద్యార్థులు విద్యను కొనసాగించేందుకు అధిక మొత్తంలో ఫైనాన్షియల్ సపోర్ట్, హైఎడ్యుకేషన్‌లో %ూఝతీఝఱ-3 ాఎష్ట్రవఎవ% ద్వారా ప్రత్యేక మద్దతు, బీసీ కుంటుంబాలకు గృహ నిర్మాణానికి రూ. 50,000 అదనంగా సహాయం అందజేస్తారు తల్లికి వందనం ద్వారా విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ. 15,000

Annadata Sukhibava ద్వారా రైతులకు రూ. 20,000 ప్రభుత్వ సాయం,చేపల నిషేధ సమయంలో జరగదగిన నష్టాన్ని తగ్గించేందుకు రూ.



20,000 వరకు ఫైనాన్సియల్ సహాయం చేపల వృత్తిదారులకు,మహిళలకు ఉచిత %=ుజ% బస్సు ప్రయాణం, ఆన్‌లైన్ లోని ఇతర స్కీమ్‌లు, మూడు ఉచిత %ూ్రా+% సిలిండర్లు అందిస్తారు,బీసీ విద్యార్థులకు ఉచిత కోచింగ్, జనరిక్ మెడికల్ షాప్స్, మినీ డెయిరీలు, క్రెడిట్ సొసైటీలు ఏర్పాటు,బీసీలు నామినేటెడ్ పోస్టుల్లో, స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్ కొనసాగిస్తుంది.పరిపాలనా చర్యలు భాగంగాలి 2025 బడ్జెట్‌లో గత ప్రభుత్వం కంటే అధిక నిధులను బీసీలకు కేటాయించారని లేబర్ మంత్రివర్యులు వివరించారు.గతవ్యవస్థలో వెలుతురు లేకుండా వదిలిపెట్టిన 16,800 పైచిలుకు బీసీలకు అవకాశం ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.అనేక కేంద్ర-ఆంధ్రప్రభుత్వ స్కీమ్‌లు తిరిగి ప్రారంభించాయి ు ముఖ్యంగా పింఛన్ పెంపు, అన్నా క్యాంటీన్లు , దీపం స్కీమ్‌లు వినియోగదారుల మీద ప్రభుత్వ ప్రధాన లక్ష్యం బీసీ వర్గాల జీవనోన్నతికి, విద్య, ఉపాధి, ఆర్థికమేల్కు హామీ ఇవ్వడం ఆసక్తి ఉన్న వృత్తులు: నేస్తాట్లు, మత్స్యకారులు, సూద్యం వృత్తిదారులు, చిన్న వాణిజ్యాల్లో నూతన ప్రయత్నాలు ప్రోత్సహించడం బీసీల్లో వివిధ కులాల యువతియువకులకు ఉద్యోగాలకు సంబంధించి వాళ్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఈ పిచ్చి వాళ్లకు ఉద్యోగాలు వచ్చే విధంగా అలాగే చిన్న చిన్న పరిశ్రమలు ఇంకా ఇతర పరిశ్రమలు ఉన్న బీసీల అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందించడం కోసం రాబోయే రోజుల్లో కొన్ని విధివిధానాల ద్వారా బీసీ కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు నిర్ణయం తీసుకోవడం తెలియజేస్తూ ఈ నిర్ణయాలను కూడా ప్రభుత్వం దృష్టికి పంపడం జరుగుతుంది.బీసీలకు ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో బీసీ చట్టం ఏర్పాటుచేసి బీసీల కోరికను నెరవేర్చాలని కోరారు ఆంధ్రప్రదేశ్లో ప్రతి జిల్లాలోని కూడా అర్బన్ ఏరియాలో బీసీ భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు బిసి యువత చదువులు పూర్తి చేసుకున్న వారి ఆకాంక్ష మేరకు వివిధ రంగాలలో వారికి ఆంధ్రప్రదేశ్ బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి బిసి కార్పొరేషన్ ద్వారా ప్రతి జిల్లాలో బీసీల సమస్యలు పరిష్కారం కోసంబిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా బీసీ అధికారులు పాల్గొనే విధంగా సమావేశాలు అధికారికంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలి చదువులు పూర్తి చేసుకున్న బీసీ యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రకటించాలి కుటీర పరిశ్రమ మరియు చిన్న తరహా పరిశ్రమలు స్థాపన కోసం బీసీలకు భారీగా సబ్సిడీ లోన్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి గత బిసి కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు సమావేశంలో లో తీసుకున్న నిర్ణయాలు వాటిలో ఏ నిర్ణయాలు ప్రభుత్వపరంగా సమ్మతిని తెలియజేశారు వాటిపైన చర్చించడం జరిగింది ఈ సమావేశంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వేదికపై తెలుగు తల్లి గర్వకారణం!

## నారా భువనేశ్వరికి IOD»'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ - 2025" అవార్డు


### భారత మహిళా సత్తాకు అంతర్జాతీయ గుర్తింపు

కంకిపాడు(ఎల్లో సింగం):
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మహానటుడు నందమూరి తారకరామారావు కుమార్తె, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, లండన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (%×ూణ%) వారు ప్రకటించిన డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ %-% 2025 అంతర్జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఇది ఆంధ్రులకే కాకుండా మొత్తం భారతదేశానికీ గర్వకారణం.

**సమాజ సేవా దృక్పథానికి ప్రతిష్ఠాత్మక గౌరవం**
ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా, హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్మన్ %ఁ% మేనేజింగ్ డైరెక్టర్‌గా భువనేశ్వరి చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును %×ూణ% ప్రకటించింది. ప్రజాస్వామ్యం, సామాజిక ప్రభావం, మహిళా సాధికారత వంటి అంశాల్లో ఆమె చేసిన కృషి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకుంది.

**మరో గౌరవం గోల్డెన్ పీకాక్ అవార్డు**
భువనేశ్వరి ఆధ్వర్యంలోని హెరిటేజ్ సంస్థకు కూడా ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. ఇది సంస్థ పారదర్శకత, నాయకత్వం, విలువలకు గుర్తింపు.

**ఎన్టీఆర్ సిద్ధాంతాల ఆచరణలో ప్రతిబింబం**
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిస్తూ, ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న భువనేశ్వరి మహిళా సత్తాకు సజీవ నిదర్శనం.



**భారతీయ మహిళల గర్వకారణం**
రెండు అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకున్న నారా భువనేశ్వరి, భారత మహిళా శక్తి, తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. ఆమె సాధన ప్రతి మహిళకు స్ఫూర్తి, ప్రతి భారతీయుడికి గర్వకారణం.

## హెూంవర్క్ చేయలేదని విద్యార్థులపై టీచర్ దాష్టికం

నందలూరు నవంబర్ 4 (ఎల్లో సింగం ప్రతినిధి)
ఇటీవల కాలంలో చాలా మంది ఉపాధ్యాయులు విద్యార్థులు తప్పు చేస్తే వారికి అర్థం అయ్యేలా చెప్పాలి. కానీ కొంత మంది టీచర్లు వారికి



మెల్లగా చెప్పకుండా కోపంతో ఊగిపోతూ విద్యార్థులపై దాడికి పాల్పడుతున్నారు. నందలూరు గౌతమ్ పాఠశాలలో దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. హెూంవర్క్ చేయలేదని ఏడవ తరగతి చదువుతున్న జనైబ్ సుల్తానా పటాన్,షేక్ నిహాల్ భాష అనే విద్యార్థులను అనుపమ అనే ఉపాధ్యాయురాలు విద్యార్థుల పట్ల కర్కాశంగా వ్యవహరించి వారి ఒంటిపై వాతలు తేలే లాగా తీవ్రంగా గాయపరిచింది.సాయంత్రం ఇంటికి చేరుకున్న విద్యార్థులు ఒంటిపై గాయాలను గుర్తించిన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రశ్నించగా హెూంవర్క్ రాయలేదని అనుపమ టీచర్ తమను వెదురు కర్రతో చేతులపై తీవ్రంగా గాయపరిచిందని వద్దని వేడుకున్న తమను విడవకుండా పదేపదే చేతిపై కర్రతో కొట్టిందని వాపోయారు.దీంతో ఆవేశంతో తల్లితండ్రులు వరల్డ్ మానవ హక్కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సయ్యద్ జుల్ఫికర్ తో పాటు పాఠశాల వద్దకు చేరుకొని సదరు ఉపాధ్యాయురాలని ప్రశ్నించగా వారు హెూంవర్క్ రాయలేదు హ్యాండ్ రైటింగ్ సరిగ్గా లేదని నేనే కొట్టాను ఏం చేసుకుంటారో చేసుకోండి అని నిర్లక్ష్య ధోరణిలో సమాధానం చెప్పడంతో ఏం చేయాలో పాలు పోక తల్లిదండ్రులు మీడియాను ఆశ్రయించి మీడియా ద్వారా తమ బాధను అధికారులకు వెళ్ళబోసుకున్నారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు, మండల విద్యాశాఖ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు

# దేశ రాజధానిలో పార్వతీపురం ప్రతిభను యువత చాటాలి

## జిల్లాస్థాయి యువజనోత్సవం సదస్సులో పార్వతీపురం ఎమ్మెల్యే ప్రసంగం





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

దేశ రాజధాని ఢిల్లీ లో పార్వతీపురం జిల్లా యువత క్రీడల్లో తమ ప్రతిభను కనబరిచి మన్యం జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కోరారు. పార్వతీపురం ప్రభు త్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్క డ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్వతీపురం తమ సత్తా చాటి ఢిల్లీకి వెళ్లేందుకు ప్రతిభ కనబరిస్తే వారికి ఢిల్లీ వెళ్ళేందుకు తమ సొంత డబ్బు లతో ఫ్లైట్ టికెట్స్ చేయించి, ఢిల్లీలో ఉన్న రోజులకు ఉచితంగా వసతి కల్పించి, అక్క డ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసేందుకు తాను ముందుకు వస్తామన్నారు. యువత వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడలతోపాటు యువత విద్యలో కూడా తమ ప్రతిభ కన బరచాలన్నారు. ధనార్జనకు ఎంతో కష్టించి పనిచేసే వారిని ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అందజేస్తున్న ప్రోత్సాహంతో అతి తక్కువ సమయంలోనే లక్ష్యాధికారులుగా మారే అవకాశం ఉందన్నారు.జపాన్, యూ రప్ దేశాలలో యువత లేక అక్కడ కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. 2047 సంవత్సరానికి ప్రపంచ పటంలో భార తదేశం, ఆంధ్రప్రదేశ్ యువత అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు అందులో తెలు గు వారు ఆ ఖ్యాతి నార్జించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచిస్తు న్నారని అన్నారు. వికసిత్ భారత్ ను సా ధించేందుకు దేశ ప్రధాని,మన ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు నిరంతరం ఆలోచ న చేస్తున్నారని వారి ఆశయ సాధనకు యు వత పాటుపడాలని ఆయన కోరారు. విశాఖ పట్నం లో ఎన్నో పరిశ్రమలు రాష్ట్రంలోని ని రుద్యోగ యువతకు కల్పించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇతర దేశాల వ్యాపారులను స్వాగతం పలికారన్నారు.వీ రి ప్రోత్సాహంతో త్వరలో రాష్ట్రంలో నిరు ద్యోగాన్ని అంతమొందిస్తారన్నారు. ఈ సంద ర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు చేసి న నృత్యాలను ఎమ్మెల్యే బోనెల తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపల్, సి బ్బంది, డిస్టిక్ ఇంటర్మీడియట్ అధికారి, జి ల్లా స్థాయి యువ జనోత్సవం అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు...

# బీసీ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం బీసీలకు వెన్నుదన్నుగా ఆదరణ 3.0

## టీడీపి నాయకురాలు గులివిందల లీలవతి




విజయవాడ ఎల్లో సింగం

బీసీలకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధి,సంక్షేమానికి పాటుపడుతుంది కూటమి ప్రభుత్వమని,విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ డ్వాక్రా అంగన్వాడీ మహిళా అధ్యక్షురాలు గులివిందల లీలావతి స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్ శాసనసభ్యులు గౌరవ శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు టిడిపి కార్యాలయంలో ప్రెస్ మీట్ లో ఆమె మాట్లాడుతూ బీసీలు సమిష్టిగా కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించరు అని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు నుండి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు బీసీలకు పెద్దపీట వేస్తూ వారికి అండగా ఉంటుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు బడ్జెట్లో అత్యధికముగా నిధులు కేటాయించారని అన్నారు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల గృహాలకు బడ్జెట్లో కేటాయింపులు ఎక్కువ చేశారు, బీసీ వర్గాలు చెందిన విద్యార్థులు అన్ని రంగాలల్లోను ముందుండాలని వారికి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుంది కుటమి ప్రభుత్వం.కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది ఎన్టీఆర్ అని ఆయన స్ఫూర్తితో మళ్ళీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు, ఆదరణ పథకం 3.0 మరింత సమర్థవంతంగా అమలు చేసేలా చైర్మన్ లను, డైరెక్టర్లను, కుల సంఘ పెద్దలతో వర్క్ షాప్ నిర్వహించి చర్చించి,వారి అభిప్రాయాలు సలహాలు సూచనలను పరిగణములోకి తీసుకొని పారదర్శకముగా అమలకు చర్యలు తీసుకుంటుంది ప్రభుత్వం మని అన్నారు. బీసీలకు కులానకి చెందిన ఒక్కొ కుటుంబం నుంచి ఒకరు వ్యాపారవేత్తగా ఎదగాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఆదరణ 3.0 పథకానికి 1.000 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించారని ఆమె తెలిపారు.గత ప్రభుత్వం బీసీలకు నిర్లక్ష్యం చేయడంతో వారు ఎంతో నష్టపోయారు, బీసీలు వాళ్ల కాళ్లపై నిలబడాలన్న ఉద్దేశంతో ఆదరణ 3.0 పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకంలో ఎక్కువ లబ్ధి పొందింది బీసీలేనని మెగా డీఎస్సీ లో బీసీ వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఎంపికయ్యారని లీలావతి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 57వ.డివిజన్ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి కళ్లేపల్లి ఉషరాణి గారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలుబావిశెట్టి సరోజని గారు.బొల్లి శెట్టి రేణుక గారు.ఉపేంద్ర గారు, పాల్గొన్నారు.

# సర్దార్150 ఏ ఐక్యతా మార్చ్' పోస్టర్ల ఆవిష్కరణ




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మై భారత్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించనున్న 'సర్దార్ ఏ150 ఐక్యతా మార్చ్ ప్రచార పోస్టర్లను జిల్లా కలె క్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి మంగళవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. పోస్టర్ ఆవి ష్కరణ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభా య్ పటేల్ దేశ సమగ్రత కోసం చేసిన కృషిని కొనియాడారు. "ఉక్కు మనిషిగా పేరుగాంచి న సర్దార్ పటేల్ దూరదృష్టి, నాయకత్వ ప టిమ వల్లే దేశం ఏకమైందని. ఆయన ఆశ యాలను నేటి యువత, ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా ప్రారంభించిన 'ఐక్యతా మార్చ్' అక్టో బర్ 30 నుండి నవంబర్ 24 వరకు జిల్లా స్థాయి పాదయాత్రగా కొనసాగే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్య క్రమం ద్వారా 'ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భార త్' ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, దేశభక్తిని పెంపొందించేందుకు కృషి చేయ నున్నట్లు పేర్కొన్నారు. ఈ ఐక్యతా మార్చ్ ద్వారా సర్దార్ పటేల్ ఆదర్శాలను ప్రజలం దరికీ తెలియజేయాలని అన్నారు, అలాగే స్వచ్ఛతా కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, మాదక ద్రవ్యాలు లేని భారతదేశం కోసం ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారిణి కె.హేమలత పాల్గొన్నారు...

# ఆపదలో ఆదుకున్న అయ్యప్ప స్వాములు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

మన్యం జిల్లా పార్వతీపురం పట్టణం ఆర్టీసీ బస్టాండ్ లో పార్సిల్ కౌంటర్ వద్ద మతాబా సామాన్లు పేలుడులో తీవ్ర గాయాలుపాలైన క్షతగాత్రుడు బెలగాం ఆర్టీసీ కళాసీ బూరాడ వీధికి చెందిన రెడ్డి రమేష్,కర్షక మహర్షి ఆ సుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బెలగాం బంగారమ్మ ఆలయం అయ్యప్ప సన్నిధానం స్వాములు ఎటువం టి ఆధారం లేని స్థితిలో ఉన్న రెడ్డి రమేష్ కుటుంబానికి సన్నిధానం స్వాములు ఎవరి కి తోచిన సహాయం స్వాములు అందరూ కలిసి రూ 15 వేల రూపాయలు ఆర్థిక సహా యాన్ని కర్షక మహర్షి ఆసుపత్రిలో మంగళ వారం గురు స్వాములు వారి కుటుంబ స భ్యులకు అందజేశారు.ఇలానే ప్రతీ ఒక్కరూ ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారి కు టుంబానికి అండగా నిలవాలని అయ్యప్ప

# సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దాం

◆పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

◆పుట్టపర్తి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులను ఎంఎల్ఏ,మాజీ మంత్రి పరిశీలన





పుట్టపర్తి :ఎల్లో సింగం

పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు తోపాటు జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ సహకారంతో 1కోటి 20 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన పుడా చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , ఆర్డీవో సువర్ణ ,పుట్టపర్తి కమిషనర్ క్రాంతికుమార్ , డిఈ నరసింహామూర్తి, తహసిల్దార్ కళ్యాణ్ సిఐ శివాంజనేయులు తో కలిసి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. చిత్రావతి రోడ్డు నుంచి దుర్గమ్మ దేవాలయం వరకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అదేవిధంగా కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద కూరగాయల సంత మార్కెట్ ను ఎమ్మెల్యే ,మాజీ మంత్రి పరిశీలించి తగు సూచనలు చేశారు. అదేవిధంగా చిత్రావతి నది పరివాహక ప్రాంతం లో ఎలాంటి చెత్తాచెదారం వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ కు సూచించారు. చిత్రావతి నది చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ డి ఈ నరసింహామూర్తికి తగు ఆదేశాలు ఇచ్చారు. చిత్రావతి రోడ్డు ఇరువైపులా అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించి తారు రోడ్డు వేయాలని అధికారులకు సూచించారు. పట్టణంలో అన్ని డివైడర్లకు రంగులు వేయాలని అంతే కాకుండా డివైడర్ల మధ్యలో అందమైన పూల మొక్కలు లేదా పెద్ద మొక్కలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ డిపో వద్ద ఖాళీగా ఉన్న స్థలాలను శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశించారు. చక్కని పార్కును ఏర్పాటు చేస్తే ఇక్కడికి వచ్చే భక్తులు అక్కడ విశ్రాంతి తీసుకుని సేద తీరుతారని తెలిపారు. పట్టణంలో రాగినీటి సమస్య లేకుండా చూడాలని అంతేగాకుండా మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ కోరారు. రోడ్లపై చెత్తాచెదారం ప్లాస్టిక్ వేసే వారిపై మున్సిపల్ అధికారులు తగిన జరిమానాలు విధించే విధంగా చూడాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పుట్టపర్తిలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించేలా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి వెంట స్థానిక పుట్టపర్తి టిడిపి నాయకులు టిడిపి పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు ,టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ గంగాధర్ నాయుడు , సురేష్ చౌదరి ,కృష్ణ ప్రసాద్, శ్రీరాములు. బీజేపీ నాయకులు లాయర్ హరికృష్ణ,జ్యోతి ప్రసాద్, సూర్యనారాయణ , టీడీపీ నాయకులు దేవనాథ్ రెడ్డి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సుజాతనగర్. పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.మంగళవారం సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించారు. స్వచ్ఛత కాంపైన్ 5.0 కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ రోజున పాఠశాలలో ఏ ఏ పనులు చేపట్టారు అని ఉపాధ్యాయులను అడిగి ,ఈ రోజున చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం చేపడుతున్న ప్రతి విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో,విద్యార్థులభాగస్వామ్యంతో, తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందనికలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదు, అది ఒక సమగ్ర ప్రక్రియ.అందులో ప్రధానోపాధ్యాయుడు కీలక నాయకత్వ పాత్ర పోషించాలి. విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం ఇవన్నీ ప్రధానోపాధ్యాయుని దిశానిర్దేశంపై ఆధారపడి ఉంటాయి, అని అన్నారు.పాఠశాలలోని టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్, కొన్ని టాయిలెట్లు మూసివేసి తాళం వేసి ఉంచినట్లు గమనించి అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం అందుబాటులో ఉన్న వసతులను వినియోగించకపోవడం నిర్లక్ష్యమని పేర్కొని, వెంటనే టాయిలెట్లను తెరిచి మరమ్మతులు పూర్తి చేయాలని పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.త్రాగునీటి సౌకర్యం తగిన విధంగా లేని విషయం గమనించిన కలెక్టర్, పాఠశాలలో కొత్త బోర్ వేయడం కోసం తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని విద్యాశాఖాధికారి మిషన్ భగీరథ ఈ ఈ కు ఆదేశించారు. విద్యార్థులకు నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇది పీఎం శ్రీ పాఠశాల కావడంతో, ఆటస్థల అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి, విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించే దిశగా అన్ని ఆటలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని, క్రమశిక్షణతో పాటు సమూహ భావన కూడా పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.పాఠశాల ప్రాంగణం బయట నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రంను కూడా ఆయన పరిశీలించారు. భవనం చాలా లోతులో నిర్మించబడినందున వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉందని గమనించి, సరైన ఎత్తు పెంచి మిగతా నిర్మాణ పనులు కొనసాగించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. భవిత కేంద్రాలు పాఠశాలలకు విలువైన




వనరుల కేంద్రాలుగా మారాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, కాబట్టి వాటి నిర్మాణం నాణ్యతతో కూడినదిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.కలెక్టర్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మరియు విద్యార్థుల ప్రతిభను పెంపొందించే పద్ధతులపై చర్చించారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల స్థాయిలో మార్పు తీసుకురాగలడని, వారి కృషితోనే ప్రభుత్వ పాఠశాలలు మరింత ఆదర్శవంతమైనవిగా మారుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ..

నందిగామ : ఎల్లో సింగం రిపోర్టార్

నందిగామ పట్టణం కమ్మ కళ్యాణ మండపం నందు మంగళవారం నాడు వల్లభనేని సాయిబాబు కుమారుడి రిసెప్షన్ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . వల్లభనేని సాయిబాబు కుమారుడి రిసెప్షన్ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇందిరా గాంధీ స్టేడియాన్ని పరిశీలించిన ఎంపీ కేశినేని చిన్ని, శాప్ ఛైర్మన్ రవినాయుడు

విజయవాడ, ఎల్లో సింగం



గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఇందిరా గాంధీ స్టేడియాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎంపీ కేశినేని శివనాథ్ నడుం బిగించారు. మంగళవారం శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ అంకం చౌదరి, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ %డ% కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజుతో కలిసి స్టేడియాన్ని పరిశీలించారు.

# మెంతా తుఫాన్ వరద బాధితుల సాయంగా రాష్ట్ర ప్రభుత్వం

## ఒంగోలు MLA దామచర్ల జనార్ధన్

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ రావు గారి ఆదేశాల మేరకు ఈరోజు 29 వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర ఒంగోలు నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు పెద్దిశెట్టి వరలక్ష్మి మరియు %ఎ=ా%, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు,అడ్మిన్లు,వెల్ఫేర్ సెక్రెటరీలు,షాప్ నెంబర్:39 డీలర్ గుంజి విజయలక్ష్మి గార్ల ఆధ్వర్యంలో మెంతా తుఫాను కారణంగా పునరావాస కేంద్రాలకు తరలించిన 3 కుటుంబాలకు 1 మిండాల ఎల్లమ్మ 2 మిండాల వెంకట సుశీల 3 బంగారు శ్రీలక్ష్మి ఒక్కొక్క కుటుంబానికి 3,000/- రూపాయల నగదు 25 కేజీల బియ్యం,1 కేజీ చక్కెర,1 కేజీ కందిపప్పు,1 కేజీ వంటనూనె 1 కేజీ ఉల్లిపాయలు,1 కేజీ బంగాళదుంపలు 0881039 రేషన్ షాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం




నిత్యవసర వస్తువులు మరియు నగదు పంపిణీ చేయడం జరిగింది.

# మంత్రులు మరియు అధికారులతో మర్యాదపూర్వంగా కలిసిన మేడా విజయ శేఖర్ రెడ్డి

**రాయచోటి నవంబర్ 4, (ఎల్లో సింగం ప్రతినిధి)**
అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం స్టేట్ గెస్ట్ హౌస్ కు అన్నమయ్య జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం సందర్భంగా హాజరైన రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మరియు,రాష్ట్ర రవాణా,యువజన మరియు క్రీడశాఖ మంత్రి మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లీ అన్నమయ్య జిల్లా స్టేట్ గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి టిడిపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో లేబక సర్పంచ్ లంకయ్య గారి నరసయ్య,టీడీపీ పార్టీ నాయకులు మాడపూరి మురళి,చింతకాయల రత్నం,చుక్క వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# భవ్య హెల్త్ సర్వీసెస్ ఉచిత రక్త పరీక్షలు

**కుప్పం నవంబర్ 4(ఎల్లోసింగం)**
మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో , మన %మీాజ ణతీ% కంచర్ల శ్రీకాంత్ ,%ూఖా=ుజ% వైస్ చైర్మన్ %ూా% మునిరత్నం ,%ూఖవీ% ఉడా చైర్మన్ %ణతీ% సురేష్ బాబు సూచనలతో భవ్య హెల్త్ సర్వీసెస్ వారు యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ ద్వారా 47 ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని మటార్లపల్లి నందు ఈ రోజు ప్రారంభించడం జరిగింది . ఈ ఉచిత రక్త పరీక్షా శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆశిస్తున్నాను.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఐ.టీడీపి ఉపాధ్యక్షులు ఇ.ఆర్.బి బాలాజీ



మరియు హాస్పిటల్ సిబ్బంది ఆశావర్కర్లు పాల్గొనడం జరిగింది .

# ఉపాధ్యాయ క్రీడా పోటీలు

## వంగర మండల కేంద్రంలో నిర్వహణ.

**వంగర రాజాం ఎల్లో సింగం**
ఈనెల 15 16 తేదీల్లో మండల స్థాయిలో జరిగే క్రీడలు పోటీల్లోమహిళలకు త్రో బాల్..పురుషులకు క్రికెట్ పోటీలు. జరుగుతున్నట్లు. వంగర మండల విద్యాశాఖ అధికారులు పి. వెంకట్రావు ,ఎం.కూర్మినాయుడు వెల్లడించారు. ఈనెల 14వ తేదీ లోపు వంగర ఎమ్మార్సీలో పేర్లను నమోదు చేసుకోవాలని వారు అన్నారు. నవంబర్ 4. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయు లకు ఈనెల 15,16 తేదీల్లో వంగర మండల కేంద్రంలో మండల స్థాయి ఉపాధ్యాయ క్రీడా



పోటీలు నిర్వహిస్తామని మండల విద్యాశాఖ అధికారులు పి. వెంకట్రావు, మీసాల .కూర్మనాయుడు తెలిపారు. మహిళలకు త్రోబాల్, పురుషులకు క్రికెట్ పోటీలు మాత్రమే నిర్వహిస్తామన్నారు. మండల పరిధిలో గల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈనెల 14 లోపు మండల విద్యాశాఖ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఎంపికైన టీమ్ ఈనెల 22, 23 తేదీల్లో చీపురుపల్లిలో జరిగే డివిజన్ స్థాయి పోటీల్లో ఆడుతారన్నారు. డివిజనల్ స్థాయిలో ఎంపికైన టీమ్ లు ఈనెల 28 నుంచి 30 వరకు జిల్లాస్థాయిలో విజయనగరం లో జరిగే పోటీలకు ఎంపిక చేస్తారని వారు తెలిపారు.

# నారీశక్తి యాప్పై అవగాహన అవసరం

## తెదేపా మహిళ కార్యదర్శి సుజాత

మహిళలకు రక్షణ కల్పించే దిశగా నారీ శక్తి యాప్ ను ప్రభుత్వం అమల్లోకి తీసుకొని వచ్చిందని,రాష్ట్ర తెదేపా మహిళా కార్యదర్శి ముప్పిడి సుజాత సురేష్ తెలిపారు.లావేరు మండలం తాళ్ళవలస పంచాయతీ లో మంగళవారం నారీ శక్తి యాప్ పై మహిళలు కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా నారీశక్తి గోడపత్రికను ఆవిష్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు చేస్తున్నాయని, వీటిపై,మరియు సైబర్ నేరాలు పట్ల కూడా,అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సోషల్ మీడియా యాప్ లు పట్ల



అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, హెచ్ సి ఉమారాణి,,పిసి అనసూయ,సచివాలయ సిబ్బంది,సత్యవతి, కూటమి మహిళా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# తుళ్లూరు డీఎస్పీ కార్యాలయం ప్రారంభించిన హోంమంత్రి అనిత




**అమరావతి :ఎల్లో సింగం**
రైతుల త్యాగంతోనే రాజధాని నిర్మాణం జరుగుతోంది.. కేంద్ర సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.. పోలీసుల ఆరోగ్యానికి, భద్రతకు ప్రాధాన్యత ఇస్తాం.ప్రతిపక్షాల ఆరోపణలను ధీటుగా ఎదుర్కొంటాం.. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం.. పోలీసులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందిస్తాం.
6,100 పోస్టులను భర్తీ చేస్తున్నాం : హోంమంత్రి వంగలపూడి అనిత



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంగరలో జన విజ్ఞాన వేదిక విజయనగరం వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి వారు మీసాల కూర్మి నాయుడు గారు మరియు స్థానిక పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం గారైన కాంబోతుల రమణ మాస్టారు మరియు మండలంలో గల సైన్స్ ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగినది. అలాగే మండలంలో గల ఎనిమిది ఉన్నతపాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగినది అయితే ఈ పోటీ పరీక్షల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనంగిపాడు ప్రథమ స్థానము. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరువాడ ద్వితీయ స్థానము. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అరసాడ తృతీయ స్థానాన్ని పొందారు...ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగినది

# తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం



**కుప్పం నవంబర్ 4(ఎల్లోసింగం)**
రాష్ట్ర ముఖ్యమంత్రి మన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం మండల పరిధిలోని వి. మిట్టపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించడం జరిగింది. వందకు వందశాతం కూటమి అభ్యర్థులను గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు %ూా××జ% డైరెక్టర్ ప్రేమ్ కుమార్ , కుప్పంమండల పార్టీ అధ్యక్షులు మరియు రాజుగోపాల్ ,మరియు క్లస్టర్ ఇంఛార్జీలు %ఆ% యూనిట్ ఇంఛార్జీలు, తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు,మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# జిల్లా కేంద్రం లో జరుగుతున్న భూకబ్జాలపై సమగ్ర దర్యాప్తు చేయాలి! - సీపీఐ

## జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పణ



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రలో ఇటీ వల సర్వే నెంబర్ లు మార్చి వరహాల గెడ్డ స్థలాన్ని అమ్మకం జరిపిన అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి,వర్గ సభ్యులు ఎం తిరుపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు గొర్లి వెంకటరమణ, బి వి రమణ లు డిమాండ్ చేశారు.మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా రెవెన్యూ అధికారిని కె. హేమలత కు భూ కబ్జాలు, లేని భూమికి పక్కా సర్వే నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్ చేయడం , రిజిస్ట్రేషన్ లపై సమగ్రమైన అంశాలను తో కూడిన వినతిప త్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా పార్వతీపురం ఏర్పడిన తర్వాత భూముల విలువ పెరిగిన నేపథ్యంలో పార్వతీపురం పట్టణంలో ప్రభు త్వ భూములు, చెరువులు, గెడ్డలు ఆక్రమ ణలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతు న్నారని, దీనికి అధికార పార్టీ పెద్దలు సహకా రం అందిస్తున్నారని విమర్శించారు.ఇలాంటి భూ ఆక్రమణలకు రెవిన్యూ, రిజిస్ట్రేషన్, పురపాలక శాఖల అధికారులు కూడా తో డ్పాటు అందిస్తున్నారని, పురపాలక నిబం ధనల ప్రకారం చెరువులు,గెడ్డ పోరంబోకు స్థలాలలో భవన నిర్మాణాలకు అనుమతు లు ఇవ్వకూడదని అన్నారు, ఆ అంశాలను బహిరంగంగా ప్రకటిస్తే ఇలాంటి తప్పుడు రి జిస్ట్రేషన్లు భూ ఆక్రమణలు జరగవని తెలి పారు.పార్వతీపురం పట్టణంలో అనేకమైన చెరువులు, గెడ్డ పోరంబోకు భూ ఆక్రమణలు జరగవని తెలి పారు.పార్వతీపురం పట్టణంలో అనేకమైన చెరువులు, గెడ్డ పోరంబోకు స్థలాలు ఆక్రమ ణ గురవుతున్న విషయాన్ని ఇప్పటికే అనేక సందర్భాలలో జిల్లా అధికారులకు తెలియ చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం వలన ఆక్రమణ దారులు బరితెగించి ఇలాం టి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ,పురపా లక యంత్రాంగం ఈ అక్రమణలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని, వరహాల గెడ్డ పూర్తి స్వరూపం తెలిపేలా హద్దులు నిర్ణ యించాలని డిమాండ్ చేశారు. 410 సర్వే నెంబర్ లోని వరహాల గెడ్డ భూ ఆక్రమణల పై త్వరలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆం దోళన చేపడతామని హెచ్చరించారు. దీనికి జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత స్పం దిస్తూ వరహాల గెడ్డ ఆక్రమణల అంశం ఇప్ప టికే మా దృష్టికి వచ్చిందని తక్షణమే దర్యా ప్తు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ కా ర్యక్రమంలో సీపీఎం నాయకులు వి.చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు...

# జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ - రైతుల ప్రయోజనాల దృష్ట్యా బంద్‌లో ఎవరూ పాల్గొనరాదు



సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, సిసిఐ బయ్యర్లు, జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం :జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.జిల్లాలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, పత్తి కొనుగోలు ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.రైతులు పత్తి తేమ శాతం 12% మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులలో పత్తి ఆరబెట్టడానికి తగిన సౌకర్యాలు కల్పించి, పత్తి తడివేయకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు.రైతులు సమయానికి పత్తిని మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మిల్లులు నిరాటంకంగా కొనుగోలు చేయడం ద్వారా జిల్లా వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ సజావుగా కొనసాగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.ఈ

# ప్రత్యేక లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## టూ టౌన్ సీఐ ప్రతాప్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం లో ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను కక్షిదారులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని టూ టౌన్ సీఐ ప్రతాప్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన సమస్యలు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కారమవుతాయి,అని తెలిపారు.రాజీయే రాజమార్గం. చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దు. న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుంది,అని సీఐ ప్రతాప్ వివరించారు.

# పర్యాటక ప్రాంతాల సందర్శనకు ఆటో, మ్యాక్సీ క్యాబ్ నిర్వాహకుల నుండి దరఖాస్తులు ఆహ్వానం



సీతంపేట నవంబర్ 4(ఎల్లో సింగం)
సీతంపేట ఏజెన్సీ మన్యంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను వీక్షించుటకు పర్యాటకులను తీసుకెళ్లడానికి ఆసక్తి ఉన్న ఆటో, మ్యాక్సీ క్యాబ్ నిర్వాహకుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలోని పర్యాటక ప్రాంతాలైన ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కు, మెట్టుగూడ జలపాతం, ఆడలి వ్యూ పాయింట్, సీతంపేట టిటిడి దేవాలయం, బెనరాయి జలపాతం, దారిమల్లి జలపాతం వంటి ప్రాంతాలకు ఒక రోజంతా పర్యాటకులను ఆటో లేదా మ్యాక్సీ క్యాబ్ లో తీసుకెళ్లవలసి ఉంటుందని తెలిపారు. అందుకుగాను నిర్దేశిత రుసుమును ఐటీడీఏ నిర్ణయిస్తుందని తెలిపారు. కావున ఆసక్తి కలిగిన ఆటో మరియు క్యాబ్ నిర్వాహకులు పూర్తి వివరాల కొరకు 9493469084, 9701107785 నెంబర్లకు సంప్రదించవచ్చని పీవో తెలిపారు.

# తెదేపా నేతల కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ..


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్య

నందిగామ : ఎల్లో సింగం రిపోర్టార్
నందిగామ పట్టణంలో ఇటీవల మృతి చెందిన 16వ వార్డుకు చెందిన తమ్మిశెట్టి రాజు మరియు 15వ వార్డుకు చెందిన వేముల కాంచన మృతికి సంతాపం తెలియజేస్తూ, కూటమి నేతలు మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసిన

# గన్నవరం సర్పంచ్ పై వేటు

**-పదవి నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ...**
**-రూ.1.32 కోట్ల నిధులు దుర్వినియోగమే కారణం...**
**-ఉపసర్పంచ్ కు తాత్కాలికంగా సర్పంచ్ అధికారాలు...**



గన్నవరం, ఏల్లో సింగం
గన్నవరం గ్రామపంచాయతీ సర్పంచ్ నిడుమర్తి సౌజన్య పై వేటుపడింది. గ్రామపంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం వ్యవహారంలో జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన నివేదిక ప్రకారం సర్పంచ్ పదవి నుంచి ఆమెను తొలగిస్తూ కలెక్టర్ బాలాజీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచ్ అధికారాలను తాత్కాలికంగా ఉపసర్పంచ్ కు బదిలీ చేశారు. గన్నవరం పంచాయతీలో రూ. 1.32 కోట్ల నిధులు దుర్వినియోగం జరిగిందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. గ్రామ కార్యదర్శితో కలిసి నిధులను దుర్వినియోగం చేసినట్టుగా విచారణలో తేలింది. పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి సర్పంచ్ మరియు కార్యదర్శికి 1:1 నిష్పత్తి ప్రకారం ఇద్దరు రూ. 66,05,425 చెల్లించాలని లేని పక్షంలో సర్పంచ్ పదవి నుండి తొలగించాల్సి ఉంటుందని గతంలో నోటీస్ ఇచ్చారు. ఈ డబ్బులు చెల్లించడానికి ఆరు నెలల సమయం ఇచ్చారు. ఈ ఆరు నెలల కాలంలో సర్పంచ్ చెక్కు డ్రాయింగ్ అధికారాలు కూడా నిలిపివేశారు. గ్రామపంచాయతీ సాధారణ నిధులు, 14వ ఆర్థిక సంఘం నిధులు,15వ ఆర్థిక సంఘం నిధులు, డ్రా చేసే అధికారాన్ని గుడివాడ డిఎల్పిఓ కు అప్పగించడం జరిగింది. దీనిపై సర్పంచి నిడమర్తి సౌజన్య కలెక్టర్ కు అప్పీలు చేసుకున్నారు. జులై 19, 2024న నిడమర్తి సౌజన్య కలెక్టర్ ఎదుట వ్యక్తిగతంగా హాజరై లికిత పూర్వకంగా వివరణ ఇచ్చారు. సర్పంచ్ చేసిన అప్పీలు పై కలెక్టర్ రికార్డులను పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా గుడివాడ డిఎల్పిఓను ఆదేశించారు. గుడివాడ డిఎల్పిఓ విచారణ జరిపి సమగ్ర నివేదికను కలెక్టర్ కు అందజేశారు. దీంతో సర్పంచ్ చెక్ డ్రాయింగ్ పవర్ ను నిషేధిస్తూ డబ్బులు చెల్లించడానికి మరో మూడు నెలలు సమయం ఇచ్చారు. అయితే ఇచ్చిన గడువులోపు సర్పంచ్ డబ్బులు చెల్లించలేదు. దీంతో ఆమెని పదవి నుండి తొలగించడానికి నోటీస్ ఇచ్చారు. ఈ క్రమంలో మళ్లీ సర్పంచ్ నిధులు వినియోగానికి సంబంధించి ఓచర్లు ఉన్నాయని చేసిన ఖర్చుకు పంచాయతీ ఆమోదం ఉందని చెక్కు డ్రాయింగ్ అధికారాలను తిరిగి పునరుదించాల్సిందిగా కలెక్టర్ కు అభ్యర్థించారు. సర్పంచ్ అందజేసిన వివరాలు సమగ్రంగా లేకపోవడంతో నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్టు నిర్ధారించి ఆమె పదవి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తరలు జారీ చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ కుప్పం పర్యటన

కుప్పం, /ఏల్లో సింగం
లో భాగంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కడాపిడి వికాస్ మరమ్మత్ మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కడ అడ్వైజరి కమిటీ సభ్యులు రాజ్ కుమార్ మునిసిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ తదితరులతో కలిసి 11వ క్లస్టర్ పరిధిలోని 9వ వార్డు మోడ్రన్ కాలనీ ప్రాంతంలో పర్యటిస్తూ... డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించి... భవిష్యత్తులో డంపింగ్ యార్డ్ ప్రాంతంలో చేపట్టవలసిన అధునాతన కార్యక్రమాలను వివరించిన కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్ మాజీ ఎంపీటీసీ డాక్టర్ వెంకటేష్ డీకే పల్లి గ్రామపంచాయతీ ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ టి కె సోమశేఖర్ నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్ కౌన్సిలర్లు జిమ్ దాము , సోమశేఖర్ కుప్పం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి నరేష్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం తొమ్మిదవ వార్డు పార్టీ అధ్యక్షులు అల్లా బకాష్



స్థానిక బూత్ ఇన్చార్జి గని టిడిపి నాయకులు సముద్రం ప్రతాప్ సింహ వెంకటరమణ (నాను) శాంతిపురం కందస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి వీరమాచినేని సత్యప్రసాద్

బాపులపాడు, ఏల్లో సింగం
జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు 2025 బాపులపాడు మండల స్థాయిలో జిల్లా పరిషత్ హై స్కూల్ బాపులపాడు నందు జరిగాయి. ఈ సంబరాల్లో ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రైవేటు పాఠశాలల నుంచి 14 జట్టుల పోటీలో ఉండగా ప్రైవేట్ పాఠశాల విభాగంలో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం ఫ్రాంక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు, సాయి గీతాంజలి హై స్కూల్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు జిల్లా పరిషత్ హై స్కూల్ వీరవల్లి , జిల్లా పరిషత్ హై స్కూల్ బాపులపాడు వరుసగా పొందాయని మండల ప్రధాన కార్యదర్శి దారపురెడ్డి భాస్కర్ రావు తెలిపారు. బాపులపాడు మండల గౌరవ అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుంచి ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని, శాస్త్ర విజ్ఞానమే విద్యార్థుల్ని దేశాన్ని ఉన్నత స్థితిలో ఉంచుతుందని సూచించారు. మండల అధ్యక్షులు వీడియస్ ప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో ఆధునిక



పోకడలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈనెల 23న విజయవాడలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు మండల ప్రథమ ద్వితీయ స్థానాలను పొందినవారు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్, జె వి వి సభ్యులు కే నారాయణ రావు, డి మల్లేశ్వరరావు, ఆర్ వి కే ప్రసాద్, కే రవికుమార్, దారపురెడ్డి సురేష్, సత్యనారాయణ, వినయ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## హాట్ ఎయిర్ బెలూన్ ద్వారా మన్యం అందాలను తిలకిచండి

సీతంపేట నవంబర్ 4(ఎల్లోసింగం)
సీతంపేట ఎన్టీఆర్అడ్వెంచర్ పార్కులో ఏర్పాటు చేసిన హాట్ఎయిర్ బెలూన్ ద్వారా విహంగ వీక్షణం చేస్తూమన్యం అందాలను తిలకించవచ్చని ఐటీడీఏపీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారంఒక ప్రకటనలో తెలిపారు.ఐటీడీఏపీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారంఒక ప్రకటనలో తెలిపారు. ఈ హాట్ ఎయిర్ బెలూన్ ద్వారా300 మీటర్ల ఎత్తులోకివెళ్ళవచ్చని, ఈ బెలూన్ ద్వారా ఒకేసారినలుగురు వెళ్ళవచ్చని తెలిపారు. ఉదయం 7నుంచి 12 వరకు మధ్యాహ్నం 1 నుంచి 8వరకు వాతావరణ పరిస్థితులను బట్టిఅందుబాటులో ఉంటుందని తెలిపారు. భద్రతపరంగా అన్ని రకాలుగా అనుకూలంగాఉంటుందని పేర్కొన్నారు.దీని ధర పెద్దలకు రూ.. 1000/-10 సంవత్సరాల లోపు పిల్లలకు రూ.800/- గాఉంటుంది. హాట్ ఎయిర్ బెలూన్ ముందుగా బుక్చేసు కోవాలనుకున్న వారు 63016 66723 నంబర్ కు సంప్రదించాలని పీవో కోరారు.



## ముగ్గురు రోగుల వైద్య చికిత్సకు ఎల్ఓసిలు అందజేసిన యార్లగడ్డ



గన్నవరం, ఏల్లో సింగం
కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ముగ్గురు రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్వోసీలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వాటిని రోగుల కుటుంబ సభ్యులకు అందజేశారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన చేవెళ్ల వెంకటరమణ కుమారుని వైద్య చికిత్సకు రూ.3.5 లక్షలు, బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన వెలగపల్లి స్వరూపకు రూ.50వేలు, ఉంగుటూరు గ్రామానికి చెందిన దేవరకొండ లక్ష్మికి రూ.2.50లక్షలు ఎమ్మెల్యే వెంకట్రావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని (ఎల్.ఓ.సి) మంజూరు చేశారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎల్.వో.సిలను రోగుల కుటుంబ సభ్యులకు యార్లగడ్డ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లా ఆనంద్ కుమార్, నభిగాని కొండ, అద్దేపల్లి సాంబు, కొంగన రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పరిష్కార వేదికలో వికలాంగుల అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వి మ్ డా .థామస్



గంగాధర్ నెల్లూరు, నవంబర్, 04/ఏల్లో సింగం
గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం పాలసముద్రం మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజల వద్ద వాళ్ల సమస్యలపై అర్జీలను స్వీకరించి వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ప్రజా ప్రతినిధులను ఆదేశించిన ప్రభుత్వ విప్ మరియు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు (ఎమ్మెల్యే) డాక్టర్ వి ఎం థామస్

## జాతీయ ప్రధాన రహదారిపై ఉన్న భారీ గుంటకు మోక్షం

### స్వయంగా రోడ్డు మరమ్మతులు చేయించిన ఏపీ ఆర్ డి సి డైరెక్టర్ గరికిపాటి శివశంకర్...

బాపులపాడు, ఏల్లో సింగం
కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం,బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్లోని జాతీయ ప్రధాన రహదారి, నాలుగు రోడ్ల కూడలిలో, విజయవాడ



నుండి నూజివీడు పోవు మార్గం మూల మలుపు దగ్గర రహదారిపై గత కొన్ని నెలల నుండి భారీ గుంట పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతుండగా, ఈ వార్త సామాజిక మాధ్యమాలలో (సోషల్ మీడియా) ప్రసారం జరగ సాగింది. ఈ విషయం పై మంగళవారం ఏపిఆర్డిసి డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ దృష్టికి వెళ్ళగా, వెంటనే స్పందించిన ఆయన స్వయంగా దగ్గరుండి గుంటను పూడ్పించే కార్యక్రమం చేపట్టారు. కొన్ని నెలల నుండి ఈ గుంట వలన ఇబ్బందులు పడిన హనుమాన్ జంక్షన్ ప్రజలు గరికిపాటి శివశంకర్ కి కృతజ్ఞతలతో తెలిపారు.ఈ కార్యక్రమంలో అప్పనవీడు జనసేన పార్టీ నాయకులు గరికిపాటి నాగేశ్వరరావు (చంటి), గ్రామ నాయకులు నూకల బాలాజీ, సుంకర సాంబశివ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవ కేంద్రం పక్కన ఉన్న ఇంటి పట్టాను రద్దు చేయండి





హొళగుందఎల్లో సింగం న్యూస్

మండల పరిధిలోని నెర
నికి గ్రామంలో నిర్మాణం ఉన్న రైతు సేవ కేంద్రం ,విలేజ్ క్లినిక్ పక్కన ఉన్న ఇంటి పట్టాను రద్దు చేయాలని గ్రామస్తులు తెలిపారు ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామ సర్వే నెంబర్ : 495 లో ఇచ్చిన ఇంటిపట్టాను రద్దుచేసి భవిష్యత్తులో ఇతర ప్రభుత్వ భవనాలకు ఉపయోగపడే పరంగా అందుబాటులో ఉండేందుకు ఇచ్చిన ఇంటి పట్టాను రద్దుచేసి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు ఈ విషయం ఆలూరు ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి వారికి తెలిపినామని గ్రామంలో ప్రభుత్వ భూమిని ఎవరు కూడా అక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటారని వారు కూడా తెలిపినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు గ్రామంలోని ప్రభుత్వ స్థలాల్లో ఇచ్చిన పట్టాలను అన్ని కూడా రద్దు చేయాలని గ్రామస్తులు తాసిల్దార్ నిజాముద్దీన్ కు సూచించారు గ్రామంలో పారిశుద్ధ పనులపై పంచాయతీ కార్యదర్శి నెలకు ఒకసారి గ్రామానికి సందర్శిస్తారని గ్రామస్తులు ఆరోపించారు గ్రామంలోని దుర్వాసన వెదజల్లుతుందని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు గ్రామస్తులు ఎన్నిసార్లు విన్నవించుకున్న కాలయాపన చేసి తమ గ్రామానికి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆ పంచాయతీ కార్యదర్శులు మార్చి వేరే పంచాయతీ కార్యదర్శి ని తమ గ్రామంలో అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు గ్రామంలోని త్రాగునీరు డ్రైనేజీ సమస్య తమ పారిశుద్ధ పనులు బ్లీచింగ్ పౌడర్ చల్లించడం వంటి పనులు చేపట్టడం లేదని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ విషయంపై తాసిల్దార్ నిజాముద్దీన్ వివారణ కోరగా గ్రామాన్ని సందర్శించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బోయ మల్లికార్జున, మఠం తిమ్మప్ప,ఉప సర్పంచ్ కురవ మల్లికార్జున,జొన్నగిరి మల్లన్న గౌడ్, రాంపురం వీరేష్,హరిజన గిరి, హరిజన గాదిలింగ, బోయ మల్లయ్య, మూలింటి రాజా, చాకలి సదాశివ, చాకలి గిరప్ప, మాల శీను, కురువ లింగప్ప, హరిజన నాగరాజు, కోటేహాల్ కాశీమ్, మఠం మహేష్, బోయ వెంకటేష్ పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు పై రైతుకు అవగాహన



హొళగుంద ఎల్లో సింగం న్యూస్

రైతులకు పత్తి కొనుగోలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన హొళగుంద లోని రైతు సేవ కేంద్రం నందు రైతులకు అవగాహన కల్పించినట్లు వారి పేర్కొన్నారు
మండలంలోని పత్తి నింగు చేసిన రైతులు కనీస మద్దతు ధర (అ.8110) కు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సి సి ఐ సెంటర్లలో అమ్ముకోవచ్చని వారు తెలిపారుఈ -క్రాప్ బుకింగ్ లో నమోదు చేసుకొన్న రైతులు, రైతు సేవా కేంద్రాలను సంప్రదించి సీఎం ఏ ఏ పి మరియు కిసాన్ కపాస్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు సూచించారుపత్తిలో తేమశాతం 81.ఉంటే-కనీస మద్దతు ధర ఆ. 8110 గా ప్రభుత్వం వారు సి సి ఐ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారుతేమ శాతం పెరిగితే %-% మద్దతు ధర తగ్గుతుందన్నారుమండలంలో ఇప్పటి వరకు క్రాప్ బుకింగ్ ప్రకారం 36,685 ఎకరాల్లో పత్తి సాగు చేయడం జరిగిందని వారు తెలిపారు
రైతులు ఎవరైనా క్రాప్ బుకింగ్ నమోదు చేయకుంటే.. సంబంధిత రైతు సేవ కేంద్రంలో లేదా మండల వ్యవసాయ అధికారి వారిని సంప్రదించాలి వారు తెలిపారు అనంతరం రైతులతో కలిసి మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ అధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు రైతులకు పంటలపై తగు సూచనలు సలహాలు అందించారన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ తిరుపాక్షి, వి ఏ ఏ కృష్ణ నాయిక్, విహెచ్ఎ రమేష్, లక్ష్మన్న మరియు కూటమి నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పంపావతి మిక్కిలినేని రమేష్ ఎర్రిస్వామి రైతులు కృష్ణయ్య శంకరప్ప నూరుల్ల పాల్గొన్నారు.

# మహిళా పథకాల అమలులోసి ఆర్పీల పాత్ర కీలకమైనది

## రాజాం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు



రాజాం ఎల్లో సింగం

మహిళాభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలులో మెప్మా విభాగంలోని ఆర్పీల పాత్ర చాలా కీలకమైనదని మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సత్యనారాయణపురం - సచివాలయంలో జరిగిన ఆర్పీలకు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల గూర్చి మహిళా సంఘాలకు వివరించి, అందరూ వినియోగించుకొనేలా చేయాలన్నారు. కేవలం రుణాలివ్వడంతోనే ఆర్పీ ల పని పూర్తవ్వదని, పథకాలు గ్రౌండింగ్ జరిగే వరకు గైడ్ గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రం నుంచి అధికారులు లైవ్ లో ఆర్పీలకు వారు చేపట్టాల్సిన పనులు, విధి విధానాల గూర్చి వివరించారు.
-జీవనోపాధి కోసం మంజూరు చేసిన రుణాలతో
యూనిట్లు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు.
ప్రతీ మహిళ ఓ వ్యాపార పారిశ్రామికవేత్తగా తయారవ్వాలనే ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దాలని అన్నారు.

# రాళ్ల సెను వెళ్లే రోడ్డు సిసి రోడ్డు వేయండి



హొళగుందఎల్లో సింగం న్యూస్

హొళగుంద లోని 10 వ వార్డ్ రాళ్లసేను కు వెళ్లే బురద రోడ్డు సి సి రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మంగళవారం కాలనీవాసులు మాట్లాడుతూహొళగుంద లోని స్థానిక ఆదోని రోడ్డు నుండి రాళ్లసనుకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారుతుంది చినుకు పడితే బురదతో చిత్తడిగా మారిపోయే అడుగు పెట్టలేని అద్వాన స్థితికి మారిన రోడ్డుకు సి సి రోడ్డు వేసి మరమ్మత్తులు చేపట్టాలని కాలనీవాసులు కోరారు రాళ్లసాను వర్షం కురిసిన ప్రతి సారి ఈ రోడ్డు పై ఏర్పడిన గుంతల్లో నీరు నిలబడడం రోడ్డు కాలినడకన కూడా తిరగడానికి పనికి రాకుండా బురద మయంగా మారిపోయిందని కాలనీవాసులు వాపోయారు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ సర్పంచ్ చలవాది రంగమ్మ ఈ రోడ్డును పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు

# విద్యార్థులకు చెకుముకి పరీక్షలు

రాజాం ఎల్లో సింగం

విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాజాం మండల స్థాయి చెకుముకి ప్రతిభ పరీక్ష మంగళవారం జరిగింది. 66 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండలస్థాయిలో విజేతలైన విద్యార్థులు ఈ నెల 23 న విజయనగరం లో జరుగనున్న జిల్లాస్థాయి పరీక్షకు అర్హత సాధించారు. విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. స్వప్న హైందవి, రెడ్ క్రాస్ ఛైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, డా. పిఎల్ఎన్ రాజు, రోటరీ క్లబ్ అధ్యక్షులు గట్టి పాపారావు, మక్కఅప్పల నాయుడు, బివి అచ్యుత కుమార్, జరజాన నీలయ్య, జెవివి గౌరవాధ్యక్షులు గొర్లె రమేష్, మహేష్, పండూరు వేణుగోపాల్, ఆర్నిపల్లి వెంకట నాయుడు, పెంకి చైతన్యకుమార్, వురిటి వాసుదేవ రావు, ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జ్ హెచ్ఎం వెంకటరావు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 18 న విశాఖలో సీటు మహాసభలు



రాజాం ఎల్లో సింగం

ఆశావర్కర్లు, విఆర్ఎ ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సిటు జిల్లా అధ్యక్షులు కె. సురేష్ డిమాండ్ చేసారు. స్థానిక వైఎస్ఆర్ పార్కో సమావేశం నిర్వహించారు.

**18 న విశాఖలో అఖిల భారత మహాసభలు**

కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18 న విశాఖలో జరుగనున్న అఖిల భారత మహాసభల వాల్పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. సభలకు ఉద్యోగ, కార్మికులందరూ హాజరవ్వాలని కోరారు. కార్యక్రమం లో నాయకులు తులసి రత్నం, సూర్యమణి, రమణమ్మ, గౌరవమ్మ, వీరమ్మ, వెంకటి, రాము, కృష్ణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీతంపేట లో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



సీతంపేట నవంబర్ 4 (ఎల్లోసింగం)

సీతంపేట మండలం కేంద్రంలో స్థానిక బాలుర ఆశ్రమపాఠశాల ప్రాంగణంలో నేడు (బుధవారం) శ్రీనివాస కళ్యాణం మహోత్సవం వైభవంగా జరుగనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాస కళ్యాణ్ మహోత్సవం ఏర్పాటు పనులను మంగళ వారం స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పరిశీలించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు ఏర్పాట్లు చూడాలని ఎస్ఐ అమ్మన్న రావుకి సూచించారు. సీతంపేటలో జరగనున్న శ్రీనివాసకళ్యాణానికి భక్తులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యేతోపాటు ఇమరక పవన్, ఉదయ్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నక్యాంటీన్లలో శుభ్రత, సేవా ప్రమాణాలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలి

గుంటూరు,
పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో నడుస్తున్న అన్నక్యాంటీన్లలో శుభ్రత, సేవా ప్రమాణాలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ ఆర్టీఓ ఆఫీస్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, భోజనం తీసుకుంటున్న వారితో మాట్లాడి ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పరిసరాల శుభ్రతను పరిశీలించి, శుభ్రతను కాపాడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించడంలో ఎటువంటి రాజీ ఉండకూడదన్నారు. అలాగే క్యాంటీన్ వద్ద మౌలిక వసతులను మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగాధికారులను ఆదేశించారు.

# నంద్యాల డివిజన్ స్థాయి బాలుర ఆటల పోటీల ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్,,

నంద్యాల జిల్లా, నవంబర్, 4. ( ఎల్లో సింగం ప్రతినిధి )

నంద్యాలనూనెపల్లె పురపాలక ఉన్నత పాఠశాల నందు ఎస్.జి.ఎఫ్ నంద్యాల డివిజన్ స్థాయి బాలుర ఆటల పోటీల ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహింపబడ్డాయి. పాఠశాల హెడ్మాస్టర్ ఏవీఎస్ చలపతి అధ్యక్షతన నంద్యాల జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఆశాజ్యోతి , డివిజన్ కార్యదర్శి వి శివకుమార్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహింపబడ్డాయి .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి స్వతహాగా తను క్రీడాకారుడని నంద్యాలలో జరిగే ప్రతి ఆటలపోటీలకుతనవంతుసహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు, నంద్యాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కు రోడ్ మ్యాప్ తయారైందని నంద్యాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కు రోడ్ మ్యాప్




తయారైందని త్వరలోనే దానిని అమలు చేస్తామని తెలియజేశారు, స్థానిక మున్సిపల్ పాఠశాలకు క్రీడా మైదాన అభ్యున్నతికి వెంటనే స్థానిక మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి డ్రైనేజీ వ్యవస్థను తక్షణం కల్పించాలని తెలియజేస్తూ క్రీడాకారులను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు ఈ కార్యక్రమంలో దాదాపుగా నంద్యాల డివిజన్లోని 13 మండలాల నుండి 700 మంది బాలురు పాల్గొన్నారు అని డివిజన్ కార్యదర్శి వి. శివ కుమార్ తెలియజేశారు అండర్ 14, అండర్ 17 బాలికల వాలీబాల్, కోకో, కబడి మరియు అథ్లెటిక్స్ నందు ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీకాంత్ నాయుడు, షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) , వ్యాపాధ్యాయ సంఘం కార్యదర్శి బత్తుల రవి , వ్యాయామ ఉపాధ్యాయులు ముజహిద్, శ్వేత బయ్, శ్రీనివాసరెడ్డి, బాబు, విజయ్ భరత్, రవి, రాణెమ్మ, శశికళ, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే 'కోండ్రు' పరామర్శ..



రాజాం ఎల్లో సింగం

మండలంలోని కోడిశ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురవాన ధనుంజయరావు భార్య ను ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ పరామర్శించారు. అనారోగ్యంతో ఆమె విశాఖలోని రమా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆమె ను ఆరోగ్యం గూర్చి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ రావు గారి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు గుంటూరు రాంబాబు గారు, క్లస్టర్ ఇంచార్జి పల్లపోతూ వెంకటేశ్వర్లు గారు, నగర అధ్యక్షులు బండారు మదన్ గారి ఆధ్వర్యంలో ఈ రోజు 24 వ డివిజన్ %ఎ=వా%, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు, అడ్మిన్లు, వెల్ఫేర్ సెక్రెటరీలు 24వ డివిజన్ సచివాలయం నందు మెంతా తుఫాను కారణంగా పునరావాస కేంద్రాలకు తరలించిన తుఫాన్ బాధిత ఒక్కొక్క కుటుంబానికి 3,000/- రూపాయల నగదు 25 కేజీల బియ్యం,1 కేజీ చక్కెర,1 కేజీ కందిపప్పు,1 కేజీ వంటనూనె 1 కేజీ ఉల్లిపాయలు,1 కేజీ బంగాళదుంపలు 24వ డివిజన్ పరిధిలోని సచివాలయం వద్ద పంపిణీ చేయడం జరిగింది.

# తిరుపతి ఆర్టిసి హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

## ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం

తిరుపతి, నవంబర్ 04/ఏల్లో సింగం

తిరుపతి నగరంలో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ హాస్పిటల్ను ఈ రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ ఆర్టీసీ వైస్ చైర్మన్ శ్రీ పి.ఎస్. మునిరత్నం జోనల్ చైర్మన్లు, అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్స్, కన్డక్టర్స్ మరియు సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ హాస్పిటల్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రయాణికుల భద్రతతో పాటు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కూడా తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సిబ్బందికి అధునాతన



వైద్య సదుపాయాలు కల్పించబడుతున్నాయని తెలిపారు. తిరుపతిలో ప్రారంభించిన ఈ హాస్పిటల్ ద్వారా తిరుపతి జిల్లా మరియు పరిసర ప్రాంతాల ఆర్టీసీ ఉద్యోగులు, వారి కుటుంబాలు మెరుగైన వైద్య సదుపాయాలు పొందగలరని అన్నారు.

# మూడు నెలలుగా జీతాలు లేక ఏరియా హాస్పిటల్ సెక్యూరిటీ గార్డ్ లు ధర్నా ప్రాంతీయ ఆసుపత్రి, రాజాం

## కాంట్రాక్టర్ ప్రతినిధితో ఫోన్ లో మాట్లాడిన ఎఐటియుసి నాయకులు నీలకంఠేశ్వర యాదవ్

రాజాం ఎల్లో సింగం

మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో తామంతా ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ రాజాం ఏరియా ఆసుపత్రి సెక్యూరిటీ గార్డులు మంగళవారం ఆసుపత్రి ఎదుట ధర్నా చేసారు. ఆసుపత్రిలి 11 మంది సెక్యూరిటీ గార్డులు పనిచేస్తున్నారు. వారికి జూలై నెల జీతాలిచ్చారు. ఆ తర్వాత నుంచి నేటి వరకు జీతాలు ఇవ్వక. ఈ విధంగా బకాయిలు పేరుకుపోవడంతో తమ కుటుంబాలు జీవించడం కష్టంగా ఉందని వారు వాపోతున్నారు. ఇప్పటికే చాలా మంది వద్ద అప్పులు చేసామని, ఇకపై అప్పులు కూడా దక్కే పరిస్థితి లేదంటూ, వెంటనే జీతాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వి. ఉదయ్కుమార్. దాలయ్య ఆధ్వర్యంలో హరిబాబు, దివ్య, ఎల్లాజీ, కూర్మయ్య, సంజీవి, సూరిబాబు, చంద్ర, హేమలత, లావణ్య ధర్నాలో పాల్గొన్నారు.సమస్యపై ఎఐటియుసి సంఘం నేత ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ ఫోన్ లో సంప్రదించారు. మూడు నెలలుగా జీతాలు లేకపోతే కార్మికులు ఎంతటి సమస్య ఎదుర్కొంటారో అర్థం చేసుకొని, వెంటనే విడుదల చేయాలని కోరారు. దీనిపై కాంట్రాక్టర్ ప్రతినిధి ఆయనకు బదులిస్తూ, బుధవారం




సాయంత్రానికి జీతాలు ఇచ్చేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర నాయకులతో చర్చులుసమస్యపై సిపిఐ రాష్ట్ర నాయకులతో యాదవ్ ఫోన్ లో చర్చించారు. దీనిపై వారు కూడా స్పందిస్తూ,ప్రభుత్వం వద్దకు సమస్య తీసుకెళ్లామని, త్వరసమస్య తీసుకెళ్లామని, త్వరలో పరిష్కారం లభిస్తుందనే ఆశాభావంతో ఉన్నామనివారు బదులిచ్చారు. అనంతరం యాదవ్ మాట్లాడుతూ. కార్మికులకు సకాలంలో జీతాలివ్వాలని, పిఎఫ్ రెగ్యులర్ గా చెల్లించాలని డిమాండ్ చేసారు. కాంట్రాక్టర్ స్పందించకపోతే పోరాటం చేపడతామని స్పష్టంచేశారు .

# గణిత శాస్త్రంపై దృష్టి సారించాలి కుప్పం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ చిదంబరం



కుప్పం, నవంబర్, 04/ఏలో సింగం

గణితం పై పట్టు సాధించండి... భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు మెరుగు గా పొందడానికి గణిత శాస్త్రం పై పట్టు

పెంపొందించుకోవాలని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిదంబరం విద్యార్థులకు సూచించారు. వేగమైన మానవ కంప్యూటర్ గా పేరుగాంచిన శకుంతలాదేవి జయంతి వేడుకలను గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కె మాధవి ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి శకుంతలా దేవి చేసిన సేవలను కొనియాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి నారాయణమూర్తి మాట్లాడుతూ... విద్యార్థులందరూ గణిత శాస్త్రాన్ని కష్టంగా కాకుండా కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి నారాయణమూర్తి మాట్లాడుతూ... విద్యార్థులందరూ గణిత శాస్త్రాన్ని కష్టంగా కాకుండా మక్కువతో పట్టు సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ వి ప్రదీప్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డా. సి. రాజ్యలక్ష్మి, అధ్యాపకులు రామకృష్ణారెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయచోటి కార్యకర్తల సమావేశం- శ్రీరామ్ చినబాబు

రాయచోటి (ఎల్లో సింగం)

రాయచోటి పట్టణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ బీసీ జనార్దన్ రెడ్డి తో కలసి పాల్గొన్న రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు , రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పటాన్ ఖాదర్ ఖాన్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in